నేటి దినపత్రిక
సూర్య
బుధవారం
13 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# లెవలింగ్ పేరుతో రూ.33 కోట్లు దోచారు!!



**వేల మందికి ఇళ్ల పట్టాలు అన్నారు.. అవి వచ్చే పరిస్థితి లేదు.. పట్టాలు ఇస్తామని హడావుడిగా లేఅవుట్ పనులు చేశారు.. కానీ నిరుపయోగంగా మారింది.. రూ.10 కోట్లు కూడా ఖర్చు కాని పనికి రూ.43 కోట్లు చూపి ప్రభుత్వ ధనాన్ని దిగమింగారు.. చివరికి ప్రభుత్వంపై నెపంనెట్టి చేతులు దులుపుకున్నారు.. ఓ ప్రధాన నాయకుడి అనుచరులు కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన వైనంపై సిబిఐ విచారణ జరపాలనే డిమాండ్ ప్రజల నుంచి వస్తుంది.**

- **కలగానే మిగలనున్న 25 వేల మందికి ఇళ్ల పట్టాలు**
- **యరజర్ల జగనన్న లేవుట్ లెవలింగ్‌లో భారీగా అవినీతి**
- **అనుచరుల కోసం ఓ నాయకుడి అవినీతి ఉదారత**
- **ఇద్దరు కాంట్రాక్టర్లకు మేలు జరిగేలా అధికారులకు మౌఖిక ఆదేశాలు**
- **రూ.33 కోట్ల అవినీతిపై విస్తుపోయిన ఉన్నతాధికారులు**
- **వాస్తవాన్ని సిఎంఓ దృష్టికి తీసుకువెళ్లిన వైనం**
- **అవినీతిపై సిబిఐ విచారణకు ప్రజాసంఘాల డిమాండ్**
- **ప్రజా, ప్రభుత్వ ధనాన్ని వృథా చేసిన నాయకుడు అతని అనుచరులు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు నియోజవకర్గంలోని పేద ప్రజలైన సుమారు 25 వేల మందికి జగన్న గృహాలను అందించాలనే లక్ష్యంతో మండలంలోని యరజర్ల కొండపై భూమిని గుర్తించారు. అయితే ఆ భూమిపై హక్కు విషయంలో సాంకేతిక కారణాలు అడ్డు రావడంతో పేదలకు పట్టాల కార్యక్రమాన్ని నిలిపివేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న లేఅవుట్లను ఏర్పాటు చేసి అందులో అర్బన్ ప్రాంతంలో నివశించే వారికి ఒక సెంటు, రూరల్ ప్రాంతాల్లో వారికి 1.50 సెంట్ల స్థలాన్ని పట్టాలుగా ఇస్తూ వచ్చారు. ఇదే క్రమంలో ఒంగోలు ప్రాంతంలోని పేదలకు పట్టాలు ఇచ్చేందుకు యరజర్ల కొండ ప్రాంతాన్ని గుర్తించారు. సాధ్యాసాధ్యాలను తెలుసుకోకుండా జగనన్న లేవుట్ల లెవలింగ్ పనుల తాము చేపడుతామని ఒంగోలుకు చెందిన ఓ ముఖ్యనాయకుడి అండతో ఆయన అనుచరులు రంగంలోకి దిగారు. ఇక్కడ భూమి లెవలింగ్ కోసం రూ.43 కోట్లు ప్రతిపాదించి లెవలింగ్ పనులు చేశారు. అయితే వాస్తవానికి అక్కడ చేసిన లెవలింగ్ పనులు ఖర్చు రూ.10 కోట్ల లోపే ఉంటాయి. నాయకులు, కాంట్రాక్టర్లు రూ.43 కోట్లు అయ్యాయని లెక్కలు తయారు చేసి సుమారు రూ.33 కోట్ల రూపాయలను దిగమింగారు. ఇదే విషయాన్ని కొందరు అధికారులు సైతం ధృవీకరించి సిఎంఓ కార్యాలయానికి సమాచారం అందజేశారు. కేవలం ఇద్దరు కాంట్రాక్టర్ల మేలు కోసం ఆ నాయకుడు పెద్ద ఎత్తున లేఅవుట్ లెవలింగ్‌లో అవినీతి చోటు చేసుకుంటున్నా దిగువస్థాయి అధికారులను చూసీచూడనట్లు వెళ్లాలని మౌఖిక అదేశాలు మిగతా 3లో



## అట్టహాసంగా బాలినేని జన్మదిన వేడుకలు

ఒంగోలు స్వగృహంలో కుటుంబ సభ్యులతో భారీ కేక్ కటింగ్

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆదిమూలపు, మాగుంట, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు

12 లో...



## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న దామచర్ల జనార్ధన్ దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీశైలం శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవస్థానం లో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మంగళవారం దర్శించుకున్నారు.



## చీమకుర్తి కోదండరామ స్వామి ఆలయానికి లక్ష విరాళం అందజేసిన మాజీ మంత్రి శిద్దా

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కార్తీకమాసం సోమవారం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్న రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు గాంధీనగర్ శ్రీ కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం లక్ష విరాళాన్ని శిద్దా రాఘవరావు దంపతులు ఆలయ నిర్వాహకులు నారాయణ చిరంజీవికి అందజేశారు.

## వ్యతిరేకత ఉంటే ఎవరినైనా మార్చేస్తాం: వైవీ సుబ్బారెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల్లో ఎవరిపై వ్యతిరేకత ఉన్నా మారుస్తామని ఈ విషయంలో ఎలాంటి మొహమాటం లేదని వైకాపా నేత వైవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 సీట్లు గెలవడమే మా లక్ష్యం అని ఆయన తేల్చిచెప్పారు. మళ్లీ జగనన్ను సీఎంగా చూడాలనేదే మా ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో చాలా మార్పులు ఉంటాయని చెప్పారు. వైఫల్యాలు ఒక్కటే మార్పులకు కారణం కాదని, వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలను మార్చేస్తాం అని ఆయన తెలియజేశారు.



6 లో...

## సంక్షేమం, అభివృద్ధి తెదేపాతోనే: ఉగ్ర



6 లో...

## తాగు నీరందించలేని వైకాపా: స్వామి

## కేంద్ర పథకాలపై కరపత్రాలతో అవగాహన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని 14వ వార్డు పిఆర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతల వెంకట రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో జరిగిన వివిధ రకాలైన అనేక సంక్షేమం పథకాలు అభివృద్ధి, గురించి ప్రజలకు వివరించి, భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కార్యక్రమాల కు సంబంధించిన వివిధ రకాలైన కరపత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బి.జె పి గిద్దలూరు నియోజకవర్గం అసెంబ్లీ కోకన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా , జిల్లా యస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టెమల్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌలూరి పెద్ద కాశన్నకు విశాఖ రత్న అవార్డు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నరవ బైనపల్లి గ్రామానికి చెందిన కౌల్లూరి పెద్ద కాశన్నకు విశాఖ రత్న అవార్డు వరించింది. ఈ సందర్భంగా విశాఖపట్నంలో విశాఖరత్న కళా పరిషత్ 25వ వార్షికోత్సవ రజితోత్సవ వేడుకలలో నిర్వాహకులు పెద్ద కాశన్న ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. అలానే శాలువాతో సత్కరించి మెమెం టోను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ డిపో పరిధిలో గల ఆర్టీసీ గ్యారేజ్ వెనుక భాగాన ఉన్న ఆర్టీసీ స్థలాన్ని టెండర్ల ద్వారా అద్దెకు ఇవ్వబడుతుందని ఆర్టీసీ డిఎం చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్టీసీ గ్యారేజ్ వెనుక భాగాన దాదాపు 02.50 ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని 15 సంవత్సరాలకు గాను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వివిధ వ్యాపారాల కొరకు అద్దెకు ఇవ్వబడుతుందని అసక్తి గలవారు టెండర్ ఫారా లను ఏపీఎస్ఆర్టీసీ సంబంధించిన వెబ్సైట్లో అప్లై చేసి నెల్లూరు జోన్ ఆఫీస్ నందు అందించవలెనని తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు ప్రాథమిక కేంద్రం నందు మంగళవారం డాక్టర్ కావ్యతేజ ఆశ వర్కర్లకు మీటింగ్ ఏర్పాటు చేసిఫీల్డ్ వర్క్ లో తగు జాగ్రత్తలు గురించి తెలిపారు సీజనల్ వ్యాధుల గురించి ప్రజలు ఏ విధంగా జాగ్రత్తగా తీసుకోవాలో ముందుగానే వారికి వివరించి చెప్పాలని మరియు హెచ్ఐవి సుఖ వ్యాధుల గురించి ప్రజలకు ఆశాలకు వివరించాలని ఆమె తెలిపారు,తదుపరి ఆశవర్కర్లకు యూనిఫామ్ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయలక్ష్మి, ఎం ఈ హెచ్ ఈ ఓ బుజ్జి బాబు, సూపర్వైజర్స్ శ్రీనివాస్, సువార్త, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సచివాలయాలు ప్రారంభోత్సవం: ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పొట్లపాడు, కురిచేడు, కల్లూరు గ్రామాలలో నూతన నిర్మాణమైన సచివాలయాల ప్రారంభోత్సవం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ రిబ్బెన కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సృష్టి గ్రామ సచివాలయాలు కురిచేడు మండలంలో కొన్ని సచివాలయాలు పూర్తి అవడంతో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో నాయకులతో అభిమానులతో కలసి మాట్లాడాడు. తను దర్శి నియోజకవర్గానికి కుల మత వర్ణ వర్గ బేధాలు లేకుండా తమ నాయకుడు వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు ఈ నియోజకవర్గంలో పరిపాలన 100శాతం కొనసాగించానని, వైయస్సార్ పార్టీలో ఉన్న అన్ని కులాల నాయకులకు సమాన అవకాశాలు సమాన ప్రాధాన్యత కల్పించాలని ప్రతి పేదవాడి యొక్క సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నించానని, తెలిపారు. ఒక పారిశ్రామికవేత్తగా సంతృప్తి ఇవ్వని ఎన్నో విషయాలు ఈ ప్రజా సేవలో సంతృప్తి ఇచ్చాయని, ఆయన ఎంతో సంతోషంగా అన్నారు. నిజానికి దర్శి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సేవలు మరవలేనివి, ఏ ఎమ్మెల్యే చేయనివి. ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా నియోజకవర్గ ప్రజల కోసం అనేక కార్యక్రమాలు తెచ్చారు. ఈ నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తి ఆయనను సొంత మనిషిగా కలిసి సమస్యలు వివరించడం జరిగింది. కలిసిన ప్రతి వ్యక్తిని ఆయన ఎలాంటి తారతమ్యాలు చూపకుండా పనిచేశారని, బడుగు బలహీన వర్గాల వారిని అక్కున చేర్చుకునే వ్యక్తిగా ప్రజల నానుడి. ఏ ఎమ్మెల్యే కూడా ప్రజలకు ఇంత దగ్గర అవకాశాలు ఇవ్వలేదని నిర్మొకమాటకంగా చెప్పవచ్చు అని ప్రజా సంఘం వాదులు అంటున్నారు. రాజకీయాల కతీతంగా నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తి కూడా ఎమ్మెల్యేని కలిసి సమస్యలు వివరించే అవకాశాన్ని కల్పించిన ఏకైక ఎమ్మెల్యేగా మద్దిశెట్టి వేణుగోపాల్ అని దర్శి నియోజకవర్గం రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో కురిచేడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు అయినా వైయస్సార్సీపి కురిచేడు మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, ఎంపీపీ కోటేశ్వరమ్మ, ఎంపీటీసీ బొల్లం వెంకట నరసయ్య, కురిచేడు గ్రామ పంచాయితీ సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, కురిచేడు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఎన్నాబత్తుల సుబ్బయ్య, జిల్లా సాంస్కృతిక అధ్యక్షుడు ఎస్కే సైదా, కో ఆప్షన్ పర్సన్ ఖాసిం, మెరువా పిచ్చిరెడ్డి, కె.వి.రమణారెడ్డి, ఆవుల వెంకట్ రెడ్డి, కిరణ్ బాబు, వేమా వెంకట్ నారాయణ భాస్కర్ రెడ్డి, వేమా శ్రీను, బొరిగొల్ల, శ్రీను యాదవ్, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి ఉద్యోగుల పట్ల వివక్షత తగదు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఎర్రగొండపాలెం ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా ఎర్రగొండపాలెం ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన తెలియజేసి అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక తాసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన వెంటనే అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరమైనా జీతాలు పెంచకుండా అంగన్వాడి పట్ల వివక్షత చూపిస్తుందని ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలని లేకుంటే సమ్మె పోరాటాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఎ.మల్లేశ్వరి, పి సుభాషిని, సిహెచ్ పద్మ, సిహెచ్ సునీత ,బేబీ రాణి, సుజాత, అరుణ, కే.జయమ్మ, ఏ.నాగరాజుకుమారి, సిపిఎం కార్యదర్శి టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ జాతీయ విపత్తుగా ప్రకటించాలి: జేబీ శ్రీధర్




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జెల్ది భాగ్యశ్రీధర్ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తుఫాన్ ప్రభావిత పంట పొలాల రైతులను కేంద్రం ఆదుకోవాలని కోరారు.గత వారం రోజుల క్రితం కురిసిన మిచౌంగ్ తుఫాన్ కు జిల్లా వ్యాప్తంగా రైతులు, కౌలు రైతుల లక్షల ఎకరాలు నీట మునిగి కోట్లలలో నష్టం వాటిల్లింది. ప్రభుత్వం వైఫల్యం వల్ల జరిగిందని అని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ తెలిపారు.గతంలో సిపిఐ అనేకసార్లు ప్రభుత్వానికి తెలిపిన అధికారులు,రాజకీయ నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని, పార్టీ ప్రచారాలు, భూ దందాలు, అక్రమ ఇసుక రవాణా లాంటి సంపాదనలో ఉన్న శ్రద్ధ ప్రజల మీద, రైతు మీద, కౌలు రైతుల పట్ల లేదని అన్నారు.సాగు భూములు పక్కన ఉన్న మురుగు కాలవలలో గుర్రపు డెక్క తో నిండి ఉందని వాటిని తొలగించకుండా ఏళ్ల తరబడి నుండి నిర్లక్ష్యం చేశారని తుఫాను సమయంలో నీరు పారుదల లేక పోటు వెనక్కి వచ్చి పంట పొలాల్లో నీరు నిలబడి మునిగిపోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ జిల్లా నాయకులు మామిడి బత్తుల అశోక్, పూర్ణ, ఎం జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని నమోదు చేసుకోవాలి: యార్లగడ్డ గోపి



వేమూరు (భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను నమోదు కార్యక్రమాన్ని ఇ-క్రాప్ తో సంబంధం లేకుండా నమోదు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు.మంగళవారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నష్టపరిహార అంచనాలను చేసే ప్రభుత్వం తూతూ మంత్రంగా చేస్తోందని,అదేవిధంగా ప్రభుత్వం కేవలం ఇ-క్రాప్ లో నమోదైన పంట పొలాలకు మాత్రమే నష్టరిహారాన్ని చెల్లిస్తా మనడం దుర్మార్గమైన చర్యగ అభివర్ణించారు.ప్రతి మండలంలో సగంపైగా రైతులు తమ పంటను ఇ-క్రాప్ నమోదు చేసుకోలేక పోయారన్నారు. అలాంటి రైతులకు ప్రభుత్వం పంట నష్టరిహారాన్ని ఇవ్వననడం సముచితం కాదని దీన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని గోపి తెలియజేశారు.ఒక ప్రక్క తుపాను కారణంగా,మరో వైపు ప్రభుత్వ అధికారులు పంట నమోదు చేసుకోక పోవడం తో జిల్లా రైతాంగం పరిస్థితి,గోరు చుట్టుపై రోకలి పోటు అన్న చందంగా మారిందన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇ-క్రాప్ తో సంబంధం లేకుండా పంట నష్టపరిహారాన్ని అందించాలన్నారు.

# ప్రభుత్వ ఆదరణకు నోచుకోని యానాదులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రతి మనిషి తమ కుటుంబాన్ని పోషించుకునేందుకు కోటి విద్యలు కూటి కొరకే అన్న సామెతను గుర్తెరిగి ప్రభుత్వ ఆదరణ లేకపోయినా చేపల చెరువుల వద్ద రాత్రింబవళ్లు కాపలా ఉంటూ చేపలు పెంపకం దారులు ఇచ్చే జీతంతో తమకుటుంబాలను పోషించుకుంటున్న యానాదుల వైనం త్రిపురాంతకం మండలం అన్నగారి చెరువు వద్ద గిరిజన యానాదులు జీవిస్తున్న వైఎనిమిది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యం అని ఎన్నికల సమయంలో బహిరంగ సభల్లో అనేక రకమైన వాగ్దానాలు చేయడం అధికారం చేపట్టగానే మరిచిపోవడం. ఈ విధంగా ప్రతి ఐదు సంవత్సరాలకోసారి పాలకులు అధికారులు మాటలకే పరిమితం అయ్యారు గానీ అది ఆచరణలో అందని ద్రాక్ష పండ్లు లాగా జరుగుతున్న నిజమైన కథ ఇది. మేడపి గ్రామపంచాయతీ పరిధిలో జీవనం సాగిస్తున్న యానాది కుటుంబాలు అధికంగానే ఉన్నాయి. వారికి కొంతమందికి మాత్రమే నివాసయోగ్యంగా ఉండే విధంగా నాటి కాంగ్రెస్. ప్రభుత్వాలు ఆనాటి పాలకులు గిరిజన యానాదులకు గృహాలు మంజూరు చేసి నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు విడుదల చేశారు. ప్రతి ఒక్కరికి తినటానికి తిండి కట్టుకునేందుకు బట్ట నివాసంలో ఉండే దానికి గూడు ఉంటే చాలని ప్రతి ఒక్కరు అనుకుంటారు గిరిజనులైన యానాదులకు భూములు లేక నిత్యం కుటుంబ సభ్యులంతా కలిసి పాయకూలిపనులకు లేదా అక్కడక్కడ ఉన్న చెట్లను కొట్టి బొగ్గులు కాల్చుకునే వారికి విక్రయించడం లేదా చే పల చెరువులకు పొలాలకు కాపలాగా ఉండి వారిచ్చిన కొద్దిపాటి జీతంతో జీవిస్తున్నామని చెరువు కాపలా ఉన్న శంకరయ్య తమ కుటుంబ సభ్యులకు మరికొందరు సూర్య విలేకరితో తమ ఆవేదన వ్యక్తం చేశారు. చేపలు పట్టుకొని జీవనంచేసే తమకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరంగా వలలు కూడా ఉచితంగా ఇచ్చి ఆదుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నికల అప్పుడు మాత్రమే ఈ గిరిజనులు గుర్తొస్తారని ఎన్నికలు అయిపోయి అధికారం రాగానే గిరిజనులకు ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్న నాయకులు గానీ అట్టడుగు వర్గాల వారికి ప్రభుత్వ సహాయం అందించే అధికారులు కానీ తమ వైపు కన్నెత్తి కూడా చూడరని వారు అన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో తమకు భూములు ఇవ్వలేదని గిరిజన సంక్షేమ శాఖ నుండి తమ జీవితాలకు వెలుగునిచ్చే ఎలాంటి ఆదరణ పథకాల ద్వారా ఆర్థిక సహాయ సహకారాలు లేవని గిరిజనులైన శంకరయ్య కుటుంబ సభ్యులు ఈ పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేశారు.





## మాజీ మంత్రి బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెన్నా

పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, ఒంగోలు మాజీ శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సంధర్భంగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి మంగ్లవారం ఒంగోలులోని ఆయన నివాసంలో కలిసి పూల మాలలు వేసి,శాలువాలు కప్పి,బొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని కోరారు.బాలినేనికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో దరిమడుగు సర్పంచ్ బట్టగిరి గోపాల్‌రెడ్డి,బొందలపాడు సర్పంచ్ తుమ్మా వెంకటేశ్వరరెడ్డి,మాజీ సర్పంచ్ గాయం కృష్ణారెడ్డి,గానుగపెంట సర్పంచ్ బాలయ్య,జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి రామడుగు రమేష్,రామడుగు గోపి,సొసైటి బ్యాంక్ మాజీ అధ్యక్షులు యక్కంటి వెంకటరెడ్డి, వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ టివి రెడ్డి తదితరులు ఉన్నారు.

## పిల్లల ఎత్తు పెరగాలంటే..

ఎత్తు పెరగడానికి , ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెద్దలతో పాటు పిల్లలు కూడా తమ దినచర్యలో వ్యాయామం, యోగాను చేర్చుకోవాలి. ఎత్తు పెరగడానికి తడస అత్యంత ప్రభావవంతమైన యోగాసనంగా చెప్పబడింది. క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా, ఇది ఎత్తును పెంచుతుందని మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు అంటున్నారు. పిల్లల ఎత్తు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోజుకు కనీసం ఒక గంట శారీరక శ్రమ చేయడం చాలా ముఖ్యం.

### తడసానా ప్రయోజనాలు

పిల్లవాడు క్రమం తప్పకుండా తడసానా చేయాలి. తడసానాతో ఎత్తు పెరిగే కొద్దీ పిల్లల్లో బ్యాలెన్స్ స్కిల్స్ కూడా అభివృద్ధి చెందుతాయి. తడసానా చేయడానికి నిటారుగా నిలబడండి. తర్వాత రెండు చేతులను కలిపి పైకి లేపాలి. పిడికిలిని పట్టి ఆపై ఒక కాలును ఎత్తండి మరియు మరొక కాలు యొక్క తొడపై ఉంచండి. కాసేపు ఈ భంగిమలో ఉండండి, ఆపై చేతులు, కాళ్ళను కిందికి తగ్గించండి. ఇతర కాలుతో అదే విధానాన్ని పునరావృతం చేయండి. రోజూ తడసానా చేయడం వల్ల ఎత్తు పెరగడానికి సహాయపడుతుంది. తడసానా మాత్రమే కాదు, పిల్లల ఎత్తు మరియు ఆరోగ్యాన్ని పెంచడానికి పిల్లలు రన్నింగ్ అంటే రన్నింగ్ కూడా ముఖ్యం. ఎత్తును పెంచడానికి రన్నింగ్ అత్యంత ముఖ్యమైన వ్యాయామంగా పరిగణించబడుతుంది. రన్నింగ్ పిల్లలే కాదు పెద్దలు కూడా చేయాలి. పిల్లల బలాన్ని పెంచడానికి రన్నింగ్ ఉత్తమ వ్యాయామం. పిల్లలు ఎప్పుడైనా ఈ వ్యాయామం చేయవచ్చు. పరుగు కోసం పిల్లల మధ్య పోటీలు నిర్వహించవచ్చు, ఇది వారికి పురోగతికి సహాయపడుతుంది. అలాగే పిల్లలు మరింత చురుకుగా ఉంటారు.

### స్కిప్పింగ్ రోప్

స్కిప్పింగ్ అనేది బ్యాలెన్స్, కోఆర్డినేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసే ఏరోబిక్ యాక్టివిటీ. స్కిప్పింగ్ వల్ల ఊబకాయం తగ్గుతుంది. పిల్లల ఆహారం పెరుగుతుంది. స్కిప్పింగ్ హృదయ స్పందన రేటును పెంచుతుంది, తద్వారా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

## లెవలింగ్ పేరుతో రూ.33 కోట్లు దోచారు!!

**మొదటి పేజీ తరువాయి** ఇవ్వడం వలనే ఇంత భారీగా అవినీతి చోటు చేసుకుందని సమాచారం. ఈ లేవుట్ లెవలింగ్‌లో జరిగిన అవినీతికి ఉన్నతాధికారులు సైతం ఆశ్చర్యపోయే పరిస్థితి నెలకొంది. జగనన్న లేఅవుట్ అంటూ యరజర్ల వద్ద జరిగిన గ్రావెల్ లెవలింగ్‌లో చోటు చేసుకున్న అవినీతితో భారీగా ప్రభుత్వ, ప్రజాధనం వృథాగా పోయింది. యరజర్ల లేవుట్ లెవలింగ్ పనులపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో పాటు సిబిఐ విచారణ చేసి వాస్తవాలను బహిర్గతం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో మహిళల రక్షణ ప్రశ్నార్ధకం

### ఆత్మగౌరవానికి భంగం కల్గించే ఘటనల్లో దేశంలోనే ఏపి మొదటి స్ధానం సిగ్గుచేటు

### మీడియాతో తెలుగు మహిళా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మజ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్‌రెడ్డి పాలనలో మహిళల రక్షణ ప్రశ్నార్ధకంగా మారిందని తెలుగు మహిళ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మజ ఆరోపించారు. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్ధానంలో నిలిచిందని ధ్వజమెత్తారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రావుల పద్మజతో పాటు సెక్రటరీ బీరం అరుణారెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా, ఏపీలో అక్కడి కంటే ఎక్కువగా ఈ నేరాలు



చోటుచేసుకున్నాయి. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా.. ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉంది. అంతేకాదు వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉంది. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించిందన్నారు. ఆ గణాంకాలు విశ్లేషిస్తే మన రాష్ట్రంలోని దారుణ పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. మహిళలపై నేరాలు రేటు జాతీయ స్థాయిలో 66.4 శాతం ఉండగా ఏపీలో మాత్రం 96.2 శాతం ఉందని అన్నారు.

# నిరవధిక సమ్మె బాటలో అంగన్‌వాడీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు దిగారు. స్థానిక ఒంగోలు ఐసిడిసి జిల్లా కార్యాలయం వద్ద ఒంగోలు అర్బన్ రూరల్ ప్రాజెక్టుల నుండి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరువధికి సంబంధించిన జయప్రదం చేయాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నగర కార్యదర్శి కెవి సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి వర్కర్స్ మహిళ అక్కలకు చెల్లెళ్లకు ఇచ్చిన హామీను తుంగలో తొక్కారు జగన్మోహన్ రెడ్డి స్వయంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్వయంగా ముఖ్యమంత్రి గారే మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పక్కనే తెలంగాణ



ప్రభుత్వం కంటే అదనంగా వెయ్యి రూపాయలు వేతనం చెల్లిస్తామని, సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీలు ఇవ్వటం జరిగింది. ఇది నమ్మిన అంగన్వాడీ సోదరీమణులు అందరూ ఓట్లు వేశారు. కాని ఇంత వరకు హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26000 ఇవ్వని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమౌంట్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ,పేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడి వర్కర్సు, హెల్పర్స్ కి ప్రమోషన్లు ఇవ్వాలని నాణ్యత మైన పౌష్టి ఆహారం అందించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు ఇవ్వాలని తదితరు డిమాండ్లతో జరిగే ఈ సమ్మెను రాష్ట్ర ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తీవ్రత అయిన ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర్ కార్యదర్శి టి మహేష్, యూనియన్ జిల్లా నాయకులు ప్రశాంతి, కె. జయ శ్రీ హేమ, కె. శ్రీదేవి పద్మ, శేషమ్మ, కె. శ్రీదేవి, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' ఆట వస్తువులు పంపిణీ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం కింద ఆట వస్తువులను పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షతన,ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై సమావేశం నిర్వహించి, స్పోర్ట్స్ కిట్లు అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతి వొకరిలో క్రీడస్ఫూర్తి నింపాలని వుద్దేశంతో ప్రతిష్టాత్మకముగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ అధారిటీ ఆంధ్రప్రదేశ్ వారిచే ప్రతిష్టాత్మకంగా ప్రతి సచివాలయము కింద ఆటవస్తువుల కార్యదర్శులకు అందజేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ డిసెంబర్ 15 నుండి జరిగే ఆడుదాం- ఆంధ్రా కార్యక్రమంలో జరపవలసిన వివిధ రకాల క్రీడల గురించి, వాటి విధి విధానాలను గురించి చర్చించారు. గ్రామస్థాయిలో జనవరి 2 నుండి 15 వరకు ( 14 రోజులు) మండల స్థాయిలో జనవరి 16 నుండి 21వ తేదీ వరకు (06 రోజులు) నియోజకవర్గ స్థాయిలో, జనవరి 22 నుండి 28వ తేదీ వరకు (07 రోజులు) జిల్లా స్థాయిలో జనవరి 29 నుండి ఫిబ్రవరి 3వ తేదీ ( 06 రోజులు) రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయి అని అన్నారు. ఈ పోటీల్లో కబడ్డీ, కో-కో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ మొదలగు క్రీడల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమలో తహశీల్దార్ బి.వి.రమణారావు, పి.డి సాయి కిషోర్, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండలం సిబ్బంది సుదర్శన్, ఆదిత్య పవన్ తధితరలు పాల్గొన్నారు.



## కందులకు ఘన స్వాగతం పలికిన షబ్బీర్

పొదిలి,మేజర్‌న్యూస్: బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగ్లవారం స్ధానిక 7,8 వార్డుల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొని వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా లీగల్‌సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కందుకు ఘన స్వాగతం పలికారు. అలాగే కందులతో పాటు నాయకులు,కార్యకర్తలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అల్పాహార విందు కార్యక్రమంలో



పాల్గొనడానికి వచ్చిన కందులకు షబ్బీర్‌తో పాటు కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల,పట్టణ నాయకలు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదాన ఏర్పాటు చేసిన ఏలూరి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని చినారికట్ల అయ్యప్ప స్వామి దేవస్థానంలో మంగళవారం వైసీపీ విద్యార్థివిభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కంభం మాజీఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి,ఎంపీపీ మోరబోయిన మురళికృష్ణ యాదవ్, సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రాంగణ ఎంపికలో 154 మందికి ఉద్యోగం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ కంపెనీల ప్రాంగణ ఎంపిక నిర్వహించారు. దీనిలో భాగంగా టి. మిషన్, అకడ మర్, కొరిజో, అవాఇన్ టర్న్,3- జన్, మరియు య డ జీ టా,కంపెనీలకు కళాశాల విద్యార్థినులు 154 మంది ప్లేస్మెంట్ సాధించారు. మంగళవారం జరిగిన అభినందన సభలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రెటరీ మానం నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ డి. రామ్మోహన్రావు, జి. దిలీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కె, హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ టి. రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జి శ్రీనివాసరావు విద్యార్థినులును అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ జి. దివ్య, శశికళ, సాయి లక్ష్మి, చైతన్య, కుమారి, వైస్ ప్రిన్సిపాల్ ఐ. హరిత, విభాగాధిపతులు , అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తుఫానుకు దెబ్బ తిన్న పంట పొలాల నమోదు వ్యవసాయ అధికారి మీరయ్య



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి నమోదు చేసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పి మీరయ్య తెలియజేశారు,ప్రభుత్వాదేశాల మేరకు, వ్యవసాయ శాఖ సిబ్బంది,వీఆర్వోలు,గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతు జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు.అందుకు సంబంధించి ప్రభుత్వం నిబంధన రూపొందించిందని దానికి అనుగుణంగా రైతులందరూ,రైతు భరోసా కేంద్రాల్లో,వీఆర్వోలను సంప్రదించి తమ పంట పొలాలు చూపించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఎస్ రజిని,రెవిన్యూ సిబ్బంది,ఆర్ బి కే సిబ్బంది,అద్దేపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సూపరింటెండెంట్ కార్యాలయం తనిఖీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం తపాలా సూపర్డెంట్ వారి కార్యాలయాన్ని తనిఖీలు భాగంగా విజయవాడ రీజినల్ పోస్టుమాస్టర్ జనరల్ డిఎస్‌విఆర్ మూర్తి ఐపిఓఎస్ వారు మార్కాపురం తపాలా సూపర్డెంట్ వారి కార్యాలయాన్ని తనిఖీలో భాగంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆధునీకరణ చేయబడిన మార్కాపురం డివిజన్ ఆఫీసును తన చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఈ సందర్భంగా డి.ఎస్.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి తపాల సేవలను అందించాలని తపాలా ఉద్యోగులను ఆదేశించారు ప్రజలందరూ కూడా తపాల సేవలైన సేవింగ్ ఖాతాలు, నెట్, మొబైల్ బ్యాంకింగ్, సౌకర్యాలు గ్రామీణ తపాలా జీవిత బీమా పథకాలు, ఐపిపిబి డిజిటల్ అకౌంట్స్, ఆధార్ సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్, తదితర సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపాల సూపర్డెంట్ కే.శ్రీనివాస్ సహాయ సూపర్డెంట్ పి.మదన్మోహన్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్లు, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# మాకు పదవులు వద్దు మోపిదేవికి ఎమ్మెల్యే సీటు కావాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: మాకు పదవులు వద్దు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరుతూ మంగళవారం డి.సి.ఎమ్.ఎస్.చైర్ పర్సన్, నియోజకవర్గ పరిధిలో గల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ లు,మార్కెట్ యార్డ్ చైర్మన్లు, పాలకమండలి సభ్యుల, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు,మండల పార్టీ అధ్యక్షులు,పట్టణ పార్టీ అధ్యక్షులు, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో గల వివిధ పదవులకు నియోజకవర్గంలో గల వివిధ రకాల పదవు లకు స్వచ్ఛందంగా రాజీనామాలకు సిద్ధపడ తామని హెచ్చరించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని అంటిపెట్టుకొని రెండు పర్యాయములు మా నిర్లక్ష్యం వల్ల ఓటమి పాలైన నియోజకవర్గాన్ని మమ్ము లను ఆదరించి అక్కున చేర్చుకున్న రాజ్యసభ సభ్యు లు మోపిదేవికి రేపల్లె నియోజకవర్గం ఇంఛార్జి కేటా యించకుండా గతంలో ఎప్పుడు పార్టీలో పని చేయని వ్యక్తికి ఇంచార్జ్ పదవి కేటాయించడం మమ్ములను మనోవేదనకు గురిచేస్తుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 2019 సంవత్సరంలో మా వల్ల ఓటమిపాలైన మోపిదేవిని ముఖ్యమంత్రి జగనన్న ఉన్నతమైన స్థితిలో ఉంచడం మాకెంతగానో ఆనందాయకమైనప్పటికీ ఈసారైనా మోపిదేవిని రేపల్లె నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరం నిరంతరం కృషి చేస్తున్న సందర్భంలో పార్టీకి సంబంధం లేని వ్యక్తికి సీటు కేటాయించటం పార్టీకి నష్టం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ఎండనక వాననక చలి అనక పర్యటించి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారికి తోడ్పాటు అందించడంలో మోపిదేవిది అందివేసిన చేయ గా మారిందని నియోజకవర్గంలోని అన్ని కులాల వారు ఏకతాటి పైకి వచ్చి ఈసారి ఎట్టి పరిస్థితుల్లో రేపల్లె నియోజకవర్గం లో మోపిదేవిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న సమయంలో అధిష్టానం వేరే వ్యక్తిని ఇన్చార్జిగా నియమించడం జీర్ణించుకోలేకపోతున్నామని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుండి వారి కష్టసుఖాలు పాలుపంచుకుంటూ వారి కుటుంబాల్లో శుభ అశుభ కార్యాలలో పాల్గొంటూ వారికి భరోసా ఇస్తూ వారి కుటుంబ సభ్యులలో కుటుంబ సభ్యులుగా మారిన మోపిదేవిని కాదని వేరే వ్యక్తికి ఇంచార్జ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి గెలిచే సీటును వేరే వ్యక్తికి కేటాయించి ఓటమి పాలు చేసి వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలో నిరాశను మిగల్చరాదని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఇప్పటికైనా సర్వేలను పక్కనపెట్టి స్థానిక నాయకుల సూచనలు సలహాలు తీసుకొని మోపిదేవికి ఇంచార్జ్ పదవి కేటా యించి నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ విజయ కేతనంకు అధిష్టానం సహకరించాలని నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా డి.సి.ఎం.ఎస్.చైర్ పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, రేపల్లె, నగరం,నిజాంపట్నం, చేరుకుపల్లి, మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల, మెడికొండ సుధాకర చంద్రహాసన్, చింతల శ్రీ కృష్ణయ్య,మత్తి దివాకర రత్న ప్రసాద్,జిల్లా పరిషత్ సభ్యులు మాన్యం నాగమణి,నర్రా సుబ్బయ్య, మర్రివాడ పావని ప్రసాద్,పార్టీ కన్వీనర్ లు గాదె వెంక య్య బాబు,జాలాది మునియ్య, వీరంకి ముక్తేస్వరరావు,పైన ఏడుకొండల రెడ్డి, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ మూర్తి,మార్కెట్ యార్డ్ చైర్మన్ లు దేవగిరి సాంబశివరావు, పి.బసవపున్న య్య,మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ,వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాధ గుప్తా, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమాటా బాలాజీ, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ అబ్దుల్ కుదూస్, రాష్ట్ర హ్యాండీక్రాఫ్స్ డైరెక్టర్ చిత్రాల ఒబేద్, రాష్ట్ర వన్య కుల కార్పొరేషన్ డైరెక్టర్ చెన్ను లక్ష్మణరావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ బేతపూడి వెంకట మహాలక్ష్మి, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కామినేని కోటేశ్వరరావు, నియోజకవర్గ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు వివిధ పదవులు కలిగిన నాయకులు రాజీనామాలు చేయడానికి సిద్ధపడ్డారు.

**నాయకుల పై ఎంపీ మోపిదేవి అసహనం**

పుణ్యక్షేత్రాల సందర్శన నిమిత్తం కుటుంబ సభ్యులతో వెళ్లిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు తెలియకుండా నియోజకవర్గ నాయకులు రాజీనామాలకు సిద్ధపడటం పట్ల మోపిదేవి అసహనం వ్యక్తం చేశారు.

# నియోజకవర్గ వైసిపి సారథిగా అశోక్ బాబు



వేమూరు (భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: నియోజకవర్గానికి నూతన సారథిగా వరికూటి అశోక్ బాబు ను పార్టీ అధిష్టానం నియమించినట్లు పాఠకులకు తెలిసినదే.ప్రస్తుతం కొండేపి ఇన్చార్జిగా ఉన్న అశోక్ బాబు త్వరలో వేమూరు నియోజకవర్గ బాధ్యతలు చేపట్టనున్నారు. 2014లో వైసిపి ఆవిర్భావం తరువాత ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అశోక్ బాబు కొండేపి నియోజకవర్గ బాధ్యతలు నిర్వహిం చారు. 2014లో జగన్మోహన్ రెడ్డి అశోక్ బాబు స్థానంలో జూపూడి ప్రభాకర్ కు సీటు కేటాయించడంతో అశోక్ బాబుకు ఆ పర్యాయం సీటు దక్కలేదు.అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో జూపూడి టిడిపి వైపు వెళ్లడంతో సంవత్సరం కాలంలోనే మళ్లీ కొండేపి బాధ్యతలు తీసుకున్న అశోక్ బాబు కు 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సీటు కేటాయించడంతో ఎన్నికల్లో పోటీ చేసి పరజయం పాల య్యారు.ప్రస్తుతం కొండేపి ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహి స్తున్న అశోక్ బాబు 2024 ఎన్నికలకు వేమూరు నుంచి పోటీ చేసేందుకు పార్టీ అధిష్టానం నియోజ కవర్గ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తున్నది.ఇప్పటివరకు ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేస్తున్న,మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున సంతనూతలపాడుకు వెళ్ళనుండగా,వేమూరు నియోజకవర్గ బాధ్యతలు అశోక్ బాబుకు అధిష్టానం అప్పగించింది. ఎన్నికలు దగ్గర పడటంతో ముందు నుంచే పార్టీ ని సమాయత్త పరిచేందుకు గాను పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది.మంత్రి మేరుగ నాగార్జున ఇష్టపూర్తిగా నియోజకవర్గ బదిలీ అవ్వనుండగా పార్టీ కేడర్ కూడా సానుకూల వాతావరణంగానే,నూతన ఇన్చార్జిని ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలియవచ్చింది.అయితే పార్టీ నాయకుల్లో ఏర్పడిన నిర్లిప్తతను తొలగించి ఒకే తాటిపై నడపాల్సిన పెను సవాలు కొత్త సారథి పై ఉంది.దానిని ఏ విధంగా సమన్వ యపర్చుకుంటారో కాలంతోపాటు,నియోజకవర్గ ప్రజలు వేచి చూడాల్సి ఉంది.

## భక్తిశ్రద్ధలతో గీతా కర్పూర యజ్ఞం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలోని గీతా జ్ఞాన మందిరము నందు గీతా జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం గం6 లకు గీతాచార్య శ్రీకృష్ణ భగవానులకు మేలుకొలు పు సహస్రనామార్చన పూజలు జరిగాయి. 10 గంటలకు ముఖద్వారం నందు వేణుగోపాల స్వామి ప్రతిష్ట జరిగినది. 11 గంటలకు గీతాజ్ఞాన కర్పూరయజ్ఞం గీతా గురూజీ శ్రీ పందిరి శ్రీ శైలార్యదేశిక స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైల ఆర్య మాట్లాడుతూ కురుక్షేత్రంలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జును నకు గీతోపదేశం చేసిన రోజు కార్తీకమాస బహుళ అమావాస్య అని, ఆ సందర్భంగా వెల్లటూరు గీత జ్ఞాన మందిరం నందు ప్రతి సంవత్సరం కర్పూర యజ్ఞం జరుగుతుందన్నారు. పూజాది కార్యక్ర మాలు గీతా జ్ఞానాశ్రమ పండితులు వంగర చలమయ్య సిద్ధాంతి నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలను వేములపల్లి వనజాక్షమ్మ, పమిడి ముక్కల శకుంతలా దేవిలు పర్యవేక్షించారు. అధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు. అనంతరం గీత జ్ఞాన మందిరం ఆధ్వర్యంలో సమారాధన నిర్వహించారు.

# అంగన్వాడీల సమస్య పరిష్కరించాలి: రేఖ ఎలిజిబెత్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మెకు ప్రభుత్వ వైఖరి కారణం అని అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వ వైఖరే కారణమని అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ అన్నారు. మంగళవారం బాపట్ల పట్టణం లోని సిడిపిఓ ఆఫీస్ వద్ద జరిగిన అంగన్వాడీల ధర్నాను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచుతామన్న ముఖ్యమంత్రి హామీ అమలు కాలేదని 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని తీర్పునిచ్చిన నేటికీ అమలు చేయలేదని అన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని ప్రీస్కూల్ కు బెలోపితం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ జరిగినప్పుడు 5 లక్షలు వర్కర్ కు, ఆయాకు రెండు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ,2017 సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న టిఏ బిల్స్ వెంటనే చెల్లించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగనవాడి సమ్మెను పరిష్కరించాలని లేనిచో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.న్యాయమైన అంగన్వాడీ సమ్మెకు ఉద్యోగులు కార్మికులు మద్దతు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ బాపట్ల ప్రాజెక్టు నాయకులు వసంత కుమారి, శీల శ్రీ , సీతా మరియు సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి జై శామ్యూల్ పాల్గొన్నారు.

## కాలువలో పడిన ఒకరి మృతి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: చేపలు పట్టేందుకు వల తీసుకొని కాలువలో వేటకు వెళ్లిన వ్యక్తి వారం రోజులకు శవమై కనిపించిన సంఘటన భట్టిప్రోలు మండలం పల్లెకోన లో వెలుగు చూసింది. పల్లికోన గ్రామానికి చెందిన లంకె గోపాలం(56)అనే అతను సుమారు వారం రోజులు క్రితం చేపలు పట్టడానికి వల తీసుకొని కాలువకు వేటకు వెళ్లి,ఇంటికి తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు ఆ రోజు నుంచి గాలిస్తున్నప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదని మృతుని



కుమారుడు లంకె అంకరాజు తెలిపారు. కాలువ వెంట గాలిస్తున్న నేపథ్యంలో మంగళవారం గ్రామ సమీపంలోని కాలువలో మృతుడు శవమై కనిపించాడు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కోన



బాపట్ల రూరల్ , మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు మరియు ఆంధ్ర రాష్ట్ర శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈస్ట్ బాపట్లకి చెందిన కరి రెడ్డఅంకమ్మ, 1,70,000 బసిరెడ్డి పాలెం కు చెందిన మున్నం అంకిరెడ్డి కి 70,000 మండలం చందోలు గ్రామానికి చెందిన ఆవుల మధులత కి రెండు లక్షల 30,000 అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులందరూ ముఖ్యమంత్రి కి మరియు శాసనసభ్యులు కి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన ఈ మొత్తం తమ కుటుంబాలను ఎంతగానో ఆదుకుంటుందని వారు తెలియజేశారు.

## రైతులకు అండగా ప్రభుత్వం - సర్పంచ్ రవి కిరణ్మయి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తుఫాను వలన ముంపుకు గురై నీట మునిగి పంట నష్టపోయిన పంట నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అంచనా వేయడం జరుగుతుందని భట్టిప్రోలు పంచాయతీ సర్పంచ్ ధారా రవికిరణ మయి చన్నయ్య అన్నారు. మంగళవారం ఆమె భట్టిప్రోలు గ్రామంలో తుఫాన్ కు నష్టపోయిన రైతులను పరామర్శించి పంట నష్టాన్ని అంచనా వేయించారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసానిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ మైత్రేయ,ఆర్.ఐ శివరామకృష్ణ,సర్వేయర్ శ్రీలత, భట్టిప్రోలు రైతు భరోసా కేంద్రం చైర్మన్ కోటయ్య పాల్గొన్నారు.

## ఐద్వా జిల్లా ప్లీనం జయప్రదం చేయండి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్లీనం ఈనెల 21వ తేదీన సంతనూతలపాడులోని సుందరయ్య భవన్లో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విజ్ఞప్తి చేశారు. ఐద్వా సంతనూతలపాడు మండల కమిటీ సమావేశం మండల ఐద్వా అధ్యక్షురాలు బి.పద్మ, అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్లో మంగళవారం జరిగినది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఐద్వా మహిళా సంఘం నిరంతరం అనేక మహిళా సమస్యల మీద పోరాడుతున్నదని అన్నారు. మహిళల మీద జరుగుతున్న దాడులు అత్యాచారాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేపట్టిందని సమాజంలో ఉన్న సనాతన సాంప్రదాయాలు అంతరించాలని ప్రచార ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. సంఘసంస్కర్తలైన గురజాడ, జ్యోతిబాపూలే, అంబేద్కర్ లాంటి మహానేతల జయంతులు, వర్ధంతుల సందర్భ ంగా సభలు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి మాట్లాడుతూ గత సంవ్సర కాలంగా నిర్వహించిన ఉద్యమాలు వీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను ఈ ప్లీనంలో రూపొందించుకుంటామని తెలిపారు. ఈ ప్లీనం సమావేశానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి హాజరవుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, మహిళల మీద పడుతున్న దుష్ ప్రభావాలు అనే అంశంపై ఆమె వివరిస్తారని తెలిపారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎ.పి. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాలూకా కార్యల యం వద్ద కార్యకర్తలు, హెల్పర్లు నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారం చేయాలని అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా మార్చి 20వ తేదీ నిర్వహించిన ఆందోళనలో ఫలితంగా శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జి. నాగమల్లేశ్వరమ్మ, అరుణశ్రీ, నాగలక్ష్మి, అనూష, కనకదుర్గ, సునీత, పర్వీన్, వాణి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

**అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సత్వరమే సమస్యలు పరిష్కరించాలని ఏపి అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కె.జాన్సి,రేపల్లె ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు సిహెచ్.మణి లాల్ లు డిమాండ్ చేశారు. మంగళవారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక అంగన్వాడి కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మెలోకి వెళుతున్నట్లు సమ్మె నోటీసులు పలుదపాలు ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం స్పదించకపోవటంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె చేయాల్సినా పరిస్థితివచ్చిందని తెలిపారు.రోజువారి పని ఒత్తిడి పెరగటం యాప్స్ పేరుతో తీవ్రమైన ఇబ్బందులు అంగన్వాడి వర్కర్స్ పడుతున్నారు, రోజువారీ ధరలు పెద్ద ఎత్తున పెరుగుతున్నవి,అయినప్పటికీ వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా కన్నా 1000 ఎక్కవ వేతనం ఇస్తామన్నా రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేస్తుందని ఆరోపించారు. అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం, లబ్ధిదారులకు అవసరమైన నాణ్యమైన ఫుడ్ సరఫరా చేయటం లేదని విమర్శించారు.ఈ ప్రభుత్వం వచ్చాక పలుదఫాలు ఆందోళన చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో సెంటర్స్ క్లోజ్ చేసి సమ్మెలో చేయలిసినా పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలిచి అంగన్వాడీలా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ సిఐటియు రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి కే.వాణి, ఎన్.కృష్ణ కుమారి,నిర్మల జ్యోతి,డి.జ్యోతి, రజిని, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## 14న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలి



నిజాంపట్నం, మేజర్ న్యూస్ : మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రైతులు, కౌలు రైతుల లక్షల ఎకరాలు నీట మునిగి కోట్లలలో నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వైఫల్యం వల్లే ఈ నష్టం జరిగిందని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు.మంగళవారం నిజాంపట్నం మండలంలోని గ్రామాల్లో నిట మునిగిన పంట పొలాలను అయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు, కౌలు రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో సిపిఐ అనేక సార్లు ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలిపిన అధికారులకు, రాజకీయ నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు.వారికి పార్టీ ప్రచారాలు, భూ దందాలు, అక్రమ ఇసుక రవాణా లాంటి సంపాదనలో ఉన్న శ్రద్ధ ప్రజల మీద, రైతుల మీద, కౌలు రైతులు పట్ల లేదన్నారు. సాగు భూములు పక్కన ఉన్న మురుగు కాలవలలో గుర్రపు డెక్కలతో నిండి ఉన్న వాటిని తొలగించకుండా ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేశారని దీంతో తుఫాను సమయంలో నీరు పారుదల లేక పోటు వెనక్కి వచ్చి పంట పొలాల్లో నీరు నిలబడి మునిగిపోవడం జరిగిందని అన్నారు.ఇది మానవ తప్పిదం కాదా అన్నారు.మురుగునీరు కాలవలు శుభ్రం చేయకపోవడం వల్ల రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించలేని నష్టం కావున సీఎం జగన్మోహన్ రెడ్డి మోడీపై ఒత్తిడి తెచ్చి మీచౌంగ్ తుఫాన్ జాతీయ విపత్తుగా ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 14న అన్ని జిల్లా కలెక్టరేట్లు వద్ద రైతులు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు ధర్నా నిర్వహించనున్నారని దానికి జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కలెక్టరేట్ల వద్ద జరుగు ధర్నాని జయప్రదం చేయాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్దీ భాగ్య శ్రీధర్, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలలో టేబుల్ టెన్నిస్ పోటీలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాల మహి ళల, పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ షేక్ అధ్యక్షత వహించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండవచ్చు అని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో పాల్గొనడం వలన వారు మానసికంగా శారీరకంగా ఎదిగి ఎంతో చురుకుగా ఉంటారని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ మా విద్యాసంస్థలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ పోటీలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో ఉన్న వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వై అంకమ్మ చౌదరి తెలిపారు.పోటీల అనంతరం విజేతలకు మొమెంటోలు అందజేశారు. పురుషుల విభాగంలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి, ఆర్ విఆర్ అండ్ జెసి కాలేజీ గుంటూరు కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి, చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ అండ్ సైన్సెస్ విద్యార్థులు తృతీయ బహుమతిని గెలుపొందారు. మహిళల విభాగంలో ఆర్ విఆర్ అండ్ జెసి గుంటూరు విద్యార్థులు ప్రథమ బహుమ తి, చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ విద్యార్థులు ద్వితీయ బహుమతి,బాపట్ల ఇంజనీరిం గ్ కళాశాల విద్యార్థులు తృతీయ బహుమతి గెలుపొందా రు.ఈ కార్యక్రమంనకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ జాయిం ట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్ , కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపారవేత్త గుబ్బాపూర్ణ శ్రీమతి పరమేశ్వరి దంపతులు, కుటుంబ సభ్యులు మంగళవారం భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించిన గుబ్బాపూర్ణ కుటుంబ సభ్యులను పీఠం గురుస్వాములు స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కోనేటిపురం గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది.గ్రామంలో కేసన శివశంకర్,అనే అతని పూరిల్లు ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలి పోయింది.సమాచార అందుకున్న అగ్నిమాపక సిబ్బందివచ్చి మంటలను అదుపు చేశారు.ఎవరికీ ప్రాణ నష్టం లేదు.రూ 4లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు శివశంకర్ తెలిపారు.

## మృతి చెందిన కుటుంబానికి వైఎస్ఆర్ బీమా



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామానికి చెందిన కోసూరి కోటేశ్వరరావు అనారోగ్యంతో నిన్న సాయంత్రం మృతి చెందారు. అయితే మృతి చెందిన కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం వర్తించిందని వెల్ఫేర్ అసిస్టెంట్ బి.త్రిభక్ శ్రీనివాసులు తెలిపారు. మట్టి ఖర్చు కొరకు వాళ్ళ కుటుంబానికి పదివేల రూపాయలు నగదును పంచాయతీ కార్యదర్శి పి.కిషోర్ ఆధ్వర్యంలో మృతి చెందిన కోటేశ్వం రావు సతీమణి మస్తానమ్మకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగన్ పాలన అంతా దొల్లతనమే: ఇంటూరి





కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలోని 7వ వార్డు విక్కిరాలపేట రోడ్డు, విజయ బాలాజీ కళ్యాణమండపం తూర్పు ప్రాంతాలలో నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో బురదమయంగా మారిన మట్టి రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించకపోవడం, ఇళ్లచుట్టూ మురుగునీరు నిల్వ ఉండడంపై స్థానికులు సమస్యలను నాగేశ్వరరావు దృష్టికి తీసుకొనివచ్చారు. గత ఎన్నికల సమయంలో ఇవన్నీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి, తరువాత ఈ వైపు కన్నెత్తి చూడలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడుతున్నా ఇంటి ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ ప్రభుత్వం సంక్షేమ రూపంలో గోరంత ఇచ్చి కొండంత లాగేసుకుంటుందని పలువురు పేద ముస్లిం కుటుంబాల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది నుంచి సంక్షేమ పథకాల్లో కోత పెడుతున్నారని వాపోయారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన మొత్తం డొల్ల అని, పైకి మంచి వాడిలా నటిస్తూ, బెదిరించి సర్వం దోచుకుంటున్నాడని విమర్శించారు. ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేదని విమర్శించారు. కందుకూరును పెద్ద ఎత్తున అభివృద్ధి చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని, ఈ ప్రాంతంలో అభివృద్ధిని ఎందుకు పట్టించుకోలేదని నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, రూబీ, ఖాదర్ బాషా, ఖలీల్, యూనిస్, వహీద్, జమీర్, ఖలీల్, భాషావలి, అస్మత్ భాయ్, ఖద్దుస్, ఖాదర్ వలీ, ఫరీద్, షాకీర్, ఆర్ఎంపీ నజీర్, కోటేశ్వరరావు, పురుషోత్తం, బ్రహ్మయ్య, అల్లం వెంకటేశ్వర్లు, అల్లం రమేష్, చల్లా వెంకటేశ్వర్లు, చంటి, జియావుద్దీన్, కరిముల్లా ఫాజిల్, గౌస్ బాషా, మహమ్మద్ అలీ, డాక్టర్ ఖాదర్ బాషా, సలాం, ఫిరోజ్, ఖలీల్, సయ్యద్ బాబు, భాష, సుభాని, షఫీ, భాష వలి, ఖాదర్ వలీ, నాయబ్ రసూల్ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డేళ్ల రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాదు, పొడపాటి మహేష్, షేక్ మున్నా, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, పులి నాగరాజు, షేక్ షరీఫ్, బద్దిపూడి శికామణి ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, గుమ్మ శివ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారుం



# లోకేష్‌ను కలిసిన ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: యువగళం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పాద యాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య కలుసుకున్నారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం పాదయాత్ర నిర్వహిస్తున్న నారా లోకేష్‌ను ఎంఎం కొండయ్య మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య నారా లోకేష్‌తో కలిసి పాయకరావుపేటలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం విశ్రాంత సమయంలో నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రెతుల, బాధితుల వివరాలను ఎంఎం కొండయ్య నారా లోకేష్‌కు అందజేసి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

## - మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపి తోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మంగళమాన్యం, పాతూరులో మంగళవారం మన ఊరు మన ఉగ్ర, భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని రాష్ట్ర భవిష్యత్



బాగుండాలంటే చంద్రబాబు మళ్ళీ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. నిరాధారణమైన ఆరోపణలతో మాజీ సీఎం చంద్రబాబుపై రోజుకొక తప్పుడు కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. నాలుగున్నర ఏళ్ళ వైసీపి పాలనలో ప్రజల సొమ్మును రకరకాలుగా జగన్ దోచుకున్నారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి, దీపం పథకం ,ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కుళాయి, ట్రిపుల్ ఐటి ,వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, టిడిపి నాయకులు వివిఆర్ మనోహరరావు, సంధాని, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి, దొరసాని, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు కూడా అందించలేని వైసీపీ ప్రభుత్వం

## - ఎమ్మెల్యే స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ప్రజలకు కనీస అవసరమైన త్రాగునీరు కూడా అందించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మూలగుంటపాడు పంచాయతీ భాష్యం స్కూల్ పరిసర ప్రాంతాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రామతీర్థం జలాశయాలను ప్రతిరోజు అందించామన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నెలకు రెండుసార్లు కూడా త్రాగునీరు అందించలేని దుస్థితిలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం మరో నాలుగు నెలల్లో అధికారంలోకి వస్తుందని ప్రజల కష్టాలు పూర్తిస్థాయిలో



తొలగిపోతాయని భరోసా కల్పించారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, ఒంగోలు పార్లమెంట్ న్యాయవిభాగం అధ్యక్షులు సన్నీ బోయిన శ్రీనివాస్ నాయుడు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరపురెడ్డి సుబ్బారావు, నాయకులు గుదే వెంకటేశ్వర్లు, సేలం చంటి, నరాల సుధాకర్, అంబటి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

## - బాబు ష్యూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో

## మాజీ శాసన సభ్యులు కందుల

పొదిలి,మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం నారా చంద్రబాబుతోనే సాధ్యమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు.మంగ్లవారం రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాషా ఆధ్వర్యంలో స్థానిక ఏడు,ఎనిమిది వార్డుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు



గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కందులకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.మహిళలు తిలకం దిద్ది హారతు లిచ్చారు. నాయకులు కందులకు పూల మాలలు వేసి శాలువాలు కప్పి



ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా కందుల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకరావాలన్నారు.తనకు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించాలని కోరారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలుగొండ ప్రాజక్టు నీటిని పొదిలి మండలానికి తీసుకొస్తానని హామీనిచ్చారు.అలాగే మార్కాపురంను జిల్లా చేస్తామన్నారు.పొదిలి మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,మాజీ సర్పంచ్ స్వర్ణగీత,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,జిల్లా కార్యదర్శులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పొల్లా నరసింహారావుయాదవ్, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,షేక్ షాహీద్,వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్‌నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,షేక్ సందానీ,ముల్లా ఖయ్యూం,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ,టెంట్‌హౌస్ రాము,ముని శ్రీను,టెంట్‌హౌస్ రాము,యూత్ నాయకులు షేక్ కాలేషా,మొహ్మద్,ముక్కెర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలినేని జన్మదిన వేడుకల్లో జరుగుమల్లి వైసీపీ నేతలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఒంగోలులో తన నివాసంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మండలం నుంచి వైసీపీ నేతలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. జిల్లా వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు పల్ల అనురాధ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన వేడుకలు తెలియపరిచారు ఈ సందర్భంగా పల్లా అనురాధ మాట్లాడుతూ బాలినేని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఉన్నతమైన పదవులు పొందాలంటూ ఆకాంక్షించారు. అందరివాడు మన అన్న వాసన అంటూ అడుగుజాడల్లో నడిచే ప్రజలు అభిమానులు ప్రకాశం జిల్లాలో ఉన్నారని మరోసారి గుర్తు చేశారు.

## క్రీడాపోటీల్లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థినులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: 2023-24 సంవత్సరానికి తిరుపతి శ్రీవెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయి వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు జరుగుతున్న బాలికల ఆటలపోటీల్లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పెరేడ్‌లో కదిరిబాబురావు విద్యాసంస్థల లోగో ధరించి ప్రత్యేక ఆకర్షణగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# జగనన్న ఎందుకంటే ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకున్నాడు

### - ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుండి నేటివరకు ప్రతి కుటుంబ సంక్షేమం కోసం ఆర్థిక సహాయం అందించి వారి అభ్యున్నతికి చేతనందించిన చేయూతనందించి నందుకు మరలా జరిగే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మాత్రమేముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని త్రిపురాంతకంఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి అన్నారు. త్రిపురాంతకం మండలం లోని ఎండూరు వారి పాలెం గ్రామంలో మంగళ వారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చిన గొప్ప గొప్పనాయకుడని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తమ గ్రామానికి సిసి రోడ్లు రైతు భరోసా కేంద్రం గ్రామసచి వాల యం ఆరోగ్య కేంద్రాలు విద్యార్థులకు నాడు- నేడు అనే పథకం ద్వారా కొత్త పాఠశాల భవనాలు నుంచి ప్రతి విద్యార్థికి విద్యతో పాటు ఉచితంగా పుస్తకములు, బట్టలు, తిండి అన్ని సమకూర్చి ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించిన ప్రజా నేత అని పిచ్చయ్య యాదవ్ కొనియాడారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుబ్బారెడ్డి పిచ్చయ్య యాద వ్తోపాటు మండల పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ కంభపు వెంకటేశ్వర్లు, చెరువుకొమ్ము తండా సర్పంచ్ ఆర్. సత్రు నాయక్, నాయకులు సుబ్ర హ్మణ్యం, బాలు నాయక్, వెంకట కాశిరెడ్డి, సరళ కుమారి, బాలు, గ్రామ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న సిఐ భీమా నాయక్‌కు

## పాత్రికేయులు ఘన సన్మానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో రెండు సంవత్సరాలు విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న సీఐ భీమా నాయక్ స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్లో జర్నలిస్టులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తొలుత సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్‌కు శాలువాలతో సత్కరించారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ సీఐగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందించారన్నారు. జర్నలిస్టులతో పాటు అన్నీ వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లి పోలీసింగ్‌కు నిర్వచనం తెలిపారని ఈ సందర్భంగా జర్నలిస్టులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాబుతోనే రాష్ట్రాభివృద్ధి - సానికొమ్ము



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నరవ గోపాలపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షులు శ్యామల పుల్లారెడ్డి ఆధ్వర్య ంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించారు. అనంతరం రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని చిన్నారులకు భవిష్యత్తు మారాలంటే బాబు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దోసపాటి వెంకటరమణ, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద దిష్టి బొమ్మ దగ్ధం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శంకరాపురం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సామ్రాజ్యవాద దిష్టిబొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజా రమేష్ మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను ఖండించారు. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచంలో ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగిన తన ఆయుధాలు నమ్ముకోవడం కోసం ప్రపంచ దేశాల మధ్య తగాదాలు పెట్టి ఒక పక్షం చేరి ఆ దేశాలను సర్వనాశనం అయ్యేలా చేస్తున్నాయని అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకంగా ప్రజలు ఏకమై ప్రపంచ శాంతి కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గాలి వెంకటేశ్వర్లు గంగవరపు శ్రీను ముట్లూరి యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధులు చెక్కులు అందజేత

### ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మరొకసారి ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ప్రజాసేవంటే, పేద ప్రజల అవసరాలంటే తను ఎంత ప్రాధాన్యత ఇస్తాడో మరొకసారి చేసిన తీరు అమోఘం. ఆయన చేసిన తీరును చూసి ఈసారి ప్రజలు మద్దిశెట్టి వేణుగోపాలకు ఫిదా అయ్యారు. మద్దిశెట్టి మజాకా అన్నట్టు ప్రజలు తన పరిపాలనలో సంతృప్తిని వెలబుచ్చుతున్నారు. ఎవరు పట్టించుకున్న పట్టించుకోకపోయినా స్థానిక నాయకులు తమ సమస్యల వైపు చూడకపోయినా కురిచేడు మండలంలోని ఆవులుమంద పంచాయతీలోని రామాంజనేయ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా నివాసముం టున్న అడవి జీవనం కొనసాగిస్తున్న యానాదుల కు 17మంది కుటుంబాలకు నివాస గృహ పట్టాలు ఇచ్చి వారి ముఖాల్లో ఆనందాన్ని చూసి సంతృప్తిని వ్యక్తం చేసిన తీరు ప్రజలను ఫిదా చేసింది. సంవత్సరాల తరబడి అక్కడే ఉంటున్న ఇంతవరకు నివాస గృహ స్థలాలు కొంతమందికే పరిమితం అయ్యాయి. ఈ విషయం ఇప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన నెలలోనే పట్టాలు మంజూరు చేయటం పట్ల ఇక్కడ ప్రజల బడుగు జీవితాల్లో ఆనందాన్ని ఇచ్చింది. ప్రజా పరిపాలన అన్న ప్రజలకు సేవ చేయటం అంటే తనకు ఎంత ఇష్టమో ఎంత బాధ్యత వంతుగా చేసి చూపిస్తున్న ఇలాంటి నాయకుడు దొరకటం దర్శి నియోజకవర్గానికి వరం వంటిదని చెప్పవచ్చు. అక్కడ నివాసముం టున్న అడవి మాన్యం ప్రజలు ఎమ్మెల్యే పై ప్రశంసల జల్లు కురిపిం చారు. అంతేకాక నియోజకవర్గంలో పొట్లపాడు గ్రామానికి చెందిన విద్యుత్ షాక్ తో చనిపోయిన శ్రీను భార్య శ్రీలక్ష్మికి 5 లక్షల రూపాయలు చెక్కులు అందించారు. అలాగే నియోజక వర్గంలో బాధపడుతున్న పలువురి కుటుంబా లను పరామర్శించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రజల్లో ప్రత్యేక స్థానంని ఏర్పాటు చేసుకున్నాడు అనుటలో అతిశయోక్తి లేదు. కట్టెకోట పద్మ రూ.3,40,000లు, నంబూరి అబ్బులోము రూ.3,50,000లు, పాశం వెంకట లక్ష్మి రూ.6,20,000లు, మొదుల్ల వెంకట సుబ్బారెడ్డి రూ.6,50,000లు, సమస్య తన వద్దకు వచ్చిన కొద్ది రోజుల సమయంలోనే బాధ్యతగా ఈ పని చేసి ప్రజలపై తనకు ఉన్న ప్రేమను చూపించారు. ప్రజలకు సేవ చేసే ఇలాంటి నాయకుడు మరలా మరలా ఎమ్మెల్యేగా ఉండాలని ఆయన చేసిన సేవలు గుర్తించిన ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా నారశెట్టి పాపారావు తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే దర్శి నియోజకవర్గంలో స్థానికంగా ఇంటిని నిర్మించుకున్న ఏకైక వ్యక్తి మద్దిశెట్టి వేణుగోపాల్ మాత్రమె అని, ఒక నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు స్థానికంగా నేను ఉన్నానని ప్రజలకు ఆత్మస్థైర్యాన్ని నింపిన ఎమ్మెల్యేగా మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రజలలో తన మార్క్ వేసుకున్నడని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరి ఇలాంటి నాయకుడిని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యేగా గెలిపించు కోవాల్సిన అవసరం ఈ నియోజకవర్గానికి ఉందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్సాహంగా జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న కళా ఉత్సవ్‌లో భాగంగా మైనంపాడు డైట్ కళాశాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలను సోమవారం ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ లోని అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలను వెలికితీసే మంచి వేదిక కళా ఉత్సవ్ అని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. శాస్త్రీయ, సంప్రదాయ, జానపద పాటల పోటీలు, శాస్త్రీయ, జానపద, నృత్య పోటీలు, వాయిద్య పోటీలు, ఏకపాత్రాభినయం, బొమ్మల తయారీ పోటీలు, చిత్రలేఖనం మొదలగు పోటీలు నిర్వహించారు. మొత్తం 10 కళా విభాగాల్లో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ పోటీలలో విద్యార్థులు ఎవరికి వారే పోటాపోటీగా తమ కళారూపాలని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కళా ఉత్సవ్ నోడల్ ఆఫీసర్ యం.రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం నేర్పిస్తే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. వివిధ విభాగాలలో 17 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ 17 మంది విద్యార్థులు ఈనెల 14 మరియు 15 తేదీల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం ఒంగోలులోని పురపాలక శాఖ కార్యాలయం లోమంత్రివర్యులు డాక్టర్ ఆదిములపు సురేష్‌ను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో శాలువాతో సత్కరించారు. కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధి చేయుటకు పలు విషయాలును చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పనులకు కాంట్రాక్టర్లకు పాత బిల్లులను సకాలంలో చెల్లించేందుకు సహకరించాలని కోరారు.లక్షలు పెట్టి ప్రభుత్వం చేపట్టిన పనులు చేయడం జరిగిందని ఆ పనుల బిల్లులు సకాలంలో రాకపోవడంతో కాంట్రాక్టర్ లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంట్రాక్టర్స్ కు రావాల్సిన పాత బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సురేష్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి పాత బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని ఎర్ర ఓబన్న పాలెం వద్ద రెండు మోటార్ సైకిల్ ఎదురు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ఇరువురుకి గాయలు అయినా సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎర్ర ఓబన్న పల్లె గ్రామానికి చెందిన బెల్ల పరమేష్ స్వంత పని మీద దర్శి వచ్చి తిరిగివెల్లే టప్పుడు ఎదురుగా వస్తున్న పానేం నాగిరెడ్డి ద్వి చక్ర వాహనని ఢీకొన్నాడు. 108కి సమాచారం ఇవ్వటంతో క్షత గాత్రులను 108వాహనంలో ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. ఈ సంఘటనలో పరమేష్ కు తల పై తీవ్ర గాయలు కాగ, నాగిరెడ్డి కాలికి గాయం అయినట్లు 108సిబ్బంది ఫ్లైలెట్ నరేష్ బాబు, ఈ.యం.టి గౌస్ బాషా తెలిపారు.

## షిరిడీలో సేవకు తరలిన భక్తులు

కనిగిరి, మేజర్‌న్యూస్: షిర్డీలోని శ్రీ సాయిబాబా దేవస్థానము నందు 7 రోజులు సేవా కార్యక్రమము చేయుట కొరకు కనిగిరి పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నుండి 42 మంది బాబా సేవకులు,10 మంది



సాయి మాలాధారణ చేసిన భక్తులు శ్రీ సాయి బాబా సంస్థన్ షిర్డీ నందు కార్యక్రమములు నిర్వహించుటకు మంగళవారం బయలుదేరి వెళ్లారు.వీరు షిరిడిలో ఆలయ భోజనాలయము నందు, ఆలయంలో, ఆలయ వైద్యశాల యందు సేవా చేయుటకు, భక్తులను వినియోగించుకొందురు.కార్యక్రమం అయిన తర్వాత బాబా సంస్థాన్ తరపున సేవకులను సన్మానించి, ప్రశంసా పత్రములను అందజేస్తారని బాబా దేవస్థానం కమిటీ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం తెలిపారు.ఈ కార్యక్రమమునకు కొట్టే శ్రావణి,చోడా జ్యోతి,ఆర్ సంజీవయ్య, నారాయణరెడ్డి స్వాములు సారధ్యం వహించారు.

## తువ్వపాడులో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే

కొనకనమిట్ల,మేజర్ న్యూస్ : మండలంలో తువ్వపాడు గ్రామంలో మంగళ వారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంజరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనువాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు నిరంతరంగా సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. యంపిపి మూరబోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు మాట్లాడుతూ ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు.అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా ప్రభుత్వం మరింత చేరువ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి , వైస్ యంపిపి గొంగటి జెనీఫా, సర్పంచ్ చెరుకూరి శిలువమ్మ, నోడల్ అధికారి రావూరి జనార్ధన్ , సిసికేర్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయాలు సేకరించారు.

# ఘనంగా బాలినేని జన్మదిన వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులు రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఒంగోలులోని ఆయన నివాస గృహంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండి ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమెరికా ఆప్టా వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్ ఉన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేతలు**

మాజీ మంత్రి ఒంగోలు ఎమ్యెల్యే బాలినేని శ్రీనివాసులు రెడ్డి జన్మదినం సంధర్భంగా కనిగిరి జడ్పిటీసి సభ్యులు డాక్టర్ దద్దాల నారాయణ ,పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలు పట్టణంలోని బాలినేని నివాస గృహంలో కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. నిండు నూరేళ్ల అయోరారోగ్యాలతో ఉండి ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

**శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి మున్సిపల్ చైర్మన్**



మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులు రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఒంగోలులోని అయన నివాస గృహంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రకాశం ప్రజల ఆశాకిరణం ఒంగోలు ముద్దు బిడ్డ బంగారు భవిషత్ కు సోపానం నాయకత్వ పరిపాలనకు నిజాయతీ నిదర్శనంగా నిలిచిన వ్యక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి అని అన్నారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి సమస్యలను పరిష్కరించే ఏకైక వక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు.బాలినేని శ్రీనివాసరెడ్డి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో ఉండి ప్రజలకు మరింత సేవలందించి ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

## రైతులు అభ్యున్నతే వైకాపా ధ్యేయం

### - రైతు బజార్ భవన నిర్మాణం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి, మేజర్‌న్యూస్: రైతులు అభివృద్దె ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా అన్నదాతలు ఆర్ధికంగా ఎదిగేందుకు జగనన్న పలు పథకాలను ప్రవేశ పెట్టడాని ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



అన్నారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల నుండి 80లక్షల వ్యయంతో నిర్మించబోవు రైతు బజార్‌ను మంగళవారం దర్శి శాసనసభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ శంకుస్థాపనచేసి శీలాపలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరు వారు పండించే పంటలు వారే అమ్ముకునే విధంగా ఈ రైతుబజార్ వినియోగపడుతుందని అయన అన్నారు. రైతులు భళారుల బారిన పడకుండా వారే స్వయంగా తమ పంటను వినియోగదారులకు నేరుగా అమ్ముకొనే విధంగా ఈ రైతు బజార్ ఉపయోగపడుతుంది అని అయన అన్నారు. అతి త్వరలో ఈ రైతు బజార్‌ను పూర్తిచేస్తామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మెన్ షేక్ షకీలా అమీన్ బాషా,ఎంపిపి గొల్లపాటి సుధారాణి అచ్చయ్య, కుమ్మిత అంజిరెడ్డి, వెన్నపూస వెంకటరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

### - ఎమెల్యే మద్దిశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్టం అభివృద్ధి చెందాలన్న, ప్రజలు ఆర్ధికంగా ఎదగాలన్న జగనన్నతోనే సాధ్యం అని మద్ది శెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పోతవరంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే



కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అభివృద్ధి చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. అభివృద్ధి పనులకు సంబందించిన ఫ్లెక్సీని ఎమెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వెన్నపూస వెంకట రెడ్డి, ఎ.యం.సి చైర్మన్ మిల్లర్ బుజ్జి, కుమ్మిత అంజిరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి దశసహస్ర కదలిఫలార్చన

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి దశసహస్రకదళీఫలార్చన పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ జరిగాయి. అనంతరం వేద పండితులు, అర్చకులు, ఉభయ దాతలు వేద స్వస్తి మంగళ వాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ, వినాయక సుబ్రహ్మణ్య స్వామివారికి జీవద్వజ ఉష్ట్ర వాహనానికి నారికేళఫల సమర్పణ చేశారు. తదుపరి గణపతి పూజ, రిత్విక్వరుణ అనంతరం 11 అవృత్తములుగా దేవస్థాన వేద పండితులు, అర్చకులు పదివేల అరటి పండ్లతో పూజా



కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గుంటూరు పట్టణానికి చెందిన శ్రీ న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ ప్రొప్రైటర్ పొనకాల శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు, అర్చకులు ఉభయ దాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సుభద్ర నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## బాలినేని కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సింగరకొండ మాజీ చైర్మన్

అద్దంకి, మేజర్ న్యూస్: మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కి సింగర కొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట వైకాపా నాయకులు జమ్మలమడక హనుమంతరావు, కుందుర్తి రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి మాతయ్య, పలువురు ఉన్నారు.



# జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ప్రధానోపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణ లక్షణాలను అంది పుచ్చుకుని, నిర్మాణాత్మక కృషితో విద్యార్థుల భావి భవిష్యత్తుకు పునాది వేస్తూ, ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వం సమకూర్చే నాణ్యమైన వసతులను, విద్యను వారికి అందించి ఉత్తమ విద్యార్థి సమాజాన్ని సృష్టించవలసిన ఆవశ్యకత ప్రతీ ప్రధానోపాధ్యాయుడిపై ఉందని, బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం నందు జరిగిన ప్రధానోపా ధ్యాయులో ఆయన తెలిపారు. మార్కాపురం, మండల విద్యాశాఖాధికారి రాందాస్ నాయక్ మాట్లాడుతూ సమిష్టి తత్వమే అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఆ క్రమంలో ప్రధానోపాధ్యాయులు అటు అధికారులకు, ఇటు పాఠశాలకు మధ్య వారధి అని అందరినీ కలుపుకుంటూ పాఠశాలను మెరుగైన స్థితిలో ఉంచడానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ ఎజెండా ప్రకారం ప్యానెల్ ఇన్స్పెక్షన్, యాప్స్ సమగ్ర వాడకం, సూపర్ విజన్స్, పాఠశాల సమస్యలు, ఇన్నోవేటివ్ కార్యక్రమాల అమలు మొదలయిన అంశాల పట్ల వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల మండల విద్యాశాఖాధికారులు, పై మండలాలలో వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: అంగన్వాడిలా సమస్యలు పరిష్కరించాలంటూ ఏఐటీయూసీ, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయం నుండి ఆ యూనియన్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాసిం మాట్లాడుతూ అంగన్వాడీల వేతనం రూ.11,500లు నుండి రూ.26వేలకు పెంచాలని వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. .సిఐటియు నాయకులు బాల నాగయ్య మాట్లాడుతూ అంగన్వాడీలకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు పరచాలని అలాగే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు .ర్యాలీలో, సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని సమస్యల పరిష్కరించకుంటే నిరవధికంగా సమ్మెను కొనసాగిస్తామని పలు డిమాండ్లతో కూడిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తరపున వేలూరి వెంకట్ రెడ్డి, దుప్పట్ల కాశయ్య, రేణుక, వెంకటరత్నం సిఐటియు తరపున రూబెన్, లక్ష్మీదేవిలతో పాటు తదితర అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.




# పేదలకు మోడీ వరం 'విశ్వకర్మ కౌసల్య' యోజన పథకం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మంగళవారం పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో ఉన్న సాయి బాబా టెంపుల్ ఫంక్షన్ హాల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన విశ్వ కర్మ కౌసల్య యోజన పథకం అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్‌లో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, పట్టణ కార్య దర్శి ఎంవి రమణ పాల్గొనడం జరిగింది. ఈ మీటింగ్‌లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ కౌసల్య యోజన పథకం అవగాహన కల్పిస్తూ ఈ పథకం ముఖ్య కారణం పేదల సంక్షేమం ఆర్థిక ప్రయోజనాలు చేతివృత్తులు చేసుకొనే వారు ఈ పథకంలో అర్హులు అని వారు స్థానిక మీసేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 15 రోజులు ట్రైనింగ్ ఉంటుందని ట్రైనింగ్‌లో ఉన్న ప్రతి వ్యక్తి కి రోజుకు 500 ఇస్తారు అని తరువాత వారి పరికరాలు కొనుగోలుకు రూ.15వేలు ఫ్రీగా ఇస్తారు అని తరువాత బ్యాంక్ వారి ద్వారా మొదటగా లక్ష రూపాయలు లోన్ సౌకర్యం ఉంది అని ఈ లోన్‌కి 5 శాతం వడ్డీ ఉంటుంది అని ఈ అమౌంట్ కంతుల వారీగా చెల్లించవచ్చు అని తెలియచేయడం జరుగుతుంది. ఈ మీటింగ్‌లో బీజేపీ పార్టీలో చేరిన మహిళలు అనిత, కుమారి, సరోజనమ్మ, సుశీలమ్మ, ప్రభావతి, సుబ్బలక్ష్మి, మరియమ్మ, దేవమని, సుజాత, సునీత, రంగమ్మ, మేరమ్మ, పుష్ప లత, ప్రమీల, ఝాన్సి, కృష్ణ, ఆంటోనీ, రాజేష్, రమేష్ రాముడు, రెనాల్ట్, ప్రసాద్, 50 మంది దాదాపుగా మహిళలు, యువకులు పార్టీలో చేరడం జరిగింది.



# అంగన్వాడీల నిరవధిక సమ్మె

## - ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి ర్యాలీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయాలని మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ నిర్వర్తిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో భాగంగా గిద్దలూరు ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు, రాచర్ల గేటు సెంటర్ కుమ్మరంకంట మీదుగా ఐసిడిఎస్ కార్యాలయం దాకా అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీలో సిఐటియు నాయకులు ఈ ఆవులయ్య అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి.స్వర్ణకుమారి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుండి అంగన్వాడి సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వానికి అనేక సార్లు సమస్యలు విన్నవించుకున్న పరిష్కారం




చేయలేదని అన్నారు. విధులేని పరిస్థితులలో ఈరోజు నుండి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె చేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ప్రకారం ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు గ్రాడ్యుటి అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని, అర్హత ఉన్న అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్ పోస్టులు ఇవ్వాలని, ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు బీమా సౌకర్యం కల్పించాలని, డ్యూటీ చేస్తూ చనిపోయిన అంగన్వాడీ కార్యకర్తకు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం చూపించాలని, ఎఫ్.ఆర్.ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, ఐసిడిఎస్‌కు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేసి సమ్మెను విరమింప చేయాలని లేకుంటే సమ్మెను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.థామస్, బి.నరసింహులు, జి.ఆనందరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు ఏ.మున్నా, విజయలక్ష్మి, వరలక్ష్మి, రవణమ్మ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలినేని పుట్టినరోజు వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు బాలినేని పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి బాలినేని శ్రీనివాసరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలానే కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష బిల్వార్చనలో తాడివలస దేవరాజు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: కార్తీక అమావాస్య సందర్భంగా నిర్వహించిన లక్ష్య బిల్వార్చన పూజా కార్యక్రమంలో శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ అధినేత తాడివలస దేవరాజు పాల్గొన్నారు. స్థానిక పేరాల శివాలయంలో వేంచేసి ఉన్న శ్రీగంగా భ్రమరాంబ సమేత శ్రీపునుగు రామలింగేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం లక్ష్య బిల్వార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి తాడివలస దేవరాజు హాజరు కాగా వేద పండితులు గణపతి పూజ, మహాన్యాన పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, లక్ష్య బిల్వార్చనతో పాటు అమ్మవారికి కుంకుమార్చన, ఆకాశదీపం, మరియు మంత్ర పుష్పం వంటి విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వామి కారంచేటి రాజశేఖర్ వర్మ, నగేష్, రాము, మస్తాన్, అమర్నాథ్ శర్మ, చక్రవర్తి, సాయికృష్ణ, సుబ్బయ్య, రవీంధ్ర, విట్ట వెంకట్, హర్షవర్ధన్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్ గోలి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు సంక మురళీకృష్ణ, బలగంశెట్టి అంకమ్మరావు, గంజి పార్వతి, మేనేజర్ కుమార్, అన్నదాతతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సెమీ క్రిస్మస్ ఆరాధనకు అందరూరాండి

చీరాల, మేజర్ న్యూస్: ఇవాంజికల్ చర్చి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదిన నిర్వహించే సెమీ క్రిస్మస్ ఆరాధన వేడుకకు అందరూ ఆహ్వానితులేనని రెవరెండ్ దాశి పీటర్ రమేష్ బాబు అన్నారు. పాస్టర్స్ అండ్ సువార్తీకుల ఫెలోషిప్



ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఇవాంజికల్ చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో దాశి పీటర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవరెండ్ దాశి పీటర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఫాస్టర్లు అందరూ సెమీ క్రిస్మస్ ఆరాధన వేడుకకు హాజరుకావా లని ఆరోజున వృద్ధులకు, వితంతువులకు, అనాధలకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బడుగు ప్రభాకర్, రెవరెండ్ సెక్రటరీ కంభం ఐజాక్, జాయింట్ సెక్రటరీ వై ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

## - ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు సూచించారు. ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఒంగోలు నియోజక వర్గంలో ఓటుకు ఆధార్‌అనుసంధానం చేసుకొని వారు వెంటనే అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు లేనివారు తమకు సంబదించిన ఏదైనా గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. జనవరి 5 తేదిన ఓటరు లిస్టులు విడుదల చెయ్యటం జరుగుతుందని, నియోజకవర్గంలోని 259 పోలింగ్ స్టేషన్ లలో అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరు ఫారం 6,ద్వారా కొత్త ఓట్లు చేర్చుకొనే వారు,ముందుగా తమకు రెండవ చోట ఓటు లేదనే ఓటరు డిక్లరేషన్ లెటర్ ఇవ్వాలని కోరారు. అభ్యంతరాల పరిశీలన ఈ నెల 23 వరకు ఉంటుందని పార్టీ ప్రతినిధులకు తెలిపారు. వీటి వివరాలకు సంబందించి పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలిటికల్ పార్టీలు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, టీడీపీ స్వరూప్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ రసూల్, సిపిఎం రమేష్, కట్టా శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగనవాడిల న్యాయమైన డిమాండ్లు సాధనకై నిరవధిక సమ్మె వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు మంగళవారం చేపట్టడం జరిగినది. ఈ సమ్మెకు జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య మద్దతు తెలియపరిచి వారు మాట్లాడుతూ అంగ న్వాడీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఆట ఆడుకుంటు న్నాయని వారు చెప్పు చేతుల్లో నలిగిపోతున్నారని వారన్నారు, సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారము సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నా కూడా నేటికీ అది అమలు కాక ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ధర్నాలు, పోరాటాలు చేస్తున్న దిగిరాలేదని, రాష్ట్ర ప్రభుత్వము సోమవారం అమరావతి రాజధానిసెంటర్లో చర్చలకు పిలిచి పిల్లికి మెడలో గంట గట్టి వదిలేసి ఇక పోయిరాపో అనిఅంగన్వాడీలను వదిలేసారని వారన్నారు. అందుకనే గడ్డం లేక మంగళవారం నుంచి నిరవధికసమ్మెకు పూనుకోవటం జరిగిందని వారన్నారు. తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తామన్నా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో న్యాయం జరుగుద్దని ఆశపడి ఎదురుచూచి నిరాశకు గురయ్యారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, ఆగిపోయిన సూపర్వైజర్ పోస్టు వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ప్రాజెక్టు కార్యాలయము నందు సమ్మె చేపట్టి అనంతరం ప్రాజెక్టు కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ముక్కు మహాలక్ష్మి, సెక్టార్ లీడర్లు రఫియా, ఝాన్సీ, సౌజన్య, గౌరె ముచ్చు సలోమి, రెడ్డమ్మ తిరుపతమ్మ, ఆదిలక్ష్మి, రాయల రమాదేవి, టీచర్లు ఆయాలు పాల్గొనడం జరిగినది.



## 197వ బూత్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని 17వ వార్డు, 197వ బూత్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. బూత్‌లో ఇంటింటికి తిరిగి టీడీపీ మ్యానీఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి ష్యూరిటీ బాండ్లను అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బొర్రా రాఘవేంద్ర యాదవ్, బూత్ ఇంచార్జ్ గిద్దలూరు మద్దిలేటి, స్థానిక టీడీపీ నాయకులు పిడతల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు డాక్టర్ బాబురావు అభినందనలు

చీరాల, మేజర్ న్యూస్: రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ విజేతలను ప్రేమా హాస్పటల్ అధినేత అయిన జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షుడు డాక్టర్ ఐ బాబురావు అభినందించారు. స్థానిక ప్రేమా హాస్పటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో రాష్ట్ర స్థాయి విజేతలను డాక్టర్ బాబురావు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇది మూడో విజయం కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. అండర్-19 42వ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 8, 9, 10 తేదీలలో బాపట్ల జిల్లా మార్టూరు వివేకానంద నెక్షిన్ స్కూల్లో నిర్వహించారని ఈ పోటీల్లో 18 జిల్లాల నుంచి బాల బాలికలు పాల్గొనగా బాపట్ల జిల్లా జట్టు గుంటూరు జట్టుపై 2-0 తేడాతో విజయం సాధించి విజేతగా నిలిచిందని తెలిపారు. ఇలాంటి విజయాలు బాపట్ల జిల్లా జట్లు మరెన్నో సాధించేందుకు నా సహాయ, సహకారాలు ఎల్లవేళలు ఉంటాయన్నారు.







## బత్తుల వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సకలమాలధారణ స్వాములకు అన్నదానం

### బత్తులను శాలువాతో సత్కరించిన అయ్యప్ప స్వామి ఆలయ పూజారి మురళి

పొదిలి,మేజర్‌న్యూస్: సకలమాలధారణ స్వాములకు మంగ్లవారం స్థానిక శివాలయంలో బత్తుల వెంకటేష్‌యాదవ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా బత్తుల వెంకటేష్‌యాదవ్ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సకల మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బత్తుల వెంకటేష్‌యాదవ్‌కు అయ్యప్ప స్వామి దేవస్థాన పూజారి మురళి శాలువా కప్పి సత్కరించారు. బత్తుల వెంకటేష్‌యాదవ్, సోదామని, శ్రీనాథ్, తేజశ్వని కుటుంబ సభ్యులపై అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నాయకులు కాటూరి పెద్దబాబు, ఆవులూరి యలమంద, సామంతపూడి నాగేశ్వర రావు, యంర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మీగడ ఓబులరెడ్డి, షేక్ రసూల్, షేక్ యాసిన్, పెరికె సుఖదేవ్(బూన్), బత్తిన ఓబయ్య, సామంతపూడి మణికంఠ, ముని శ్రీను, సకలమాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## చుట్టుగుంటలో సెంచరీ ప్యానల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



కందుకూరు, మేజర్‌న్యూస్: పురపాలక సంఘం పరిధిలోని చుట్టుగుంటలో బద్వేల్ సమీపంలో ఉన్న సెంచరీ ప్యానెల్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ సెంచరీ ప్యానెల్స్ ద్వారా ఈ ప్రాంతంలో మూడు వేల ఎకరాల్లో జామాయిల్ సాగు రైతులకు రెండు రూపాయల సబ్సిడీతో నాణ్యమైన మొక్కలను అందచేస్తున్నట్లు తెలిపారు. కేవలం మొక్కలు ఇవ్వటమే గాక భవిష్యత్తులో వారి వద్ద కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ఒప్పంద పత్రాలు కూడా ఇస్తున్నామని తెలిపారు మా కంపెనీకి ప్రతిరోజు 2 000 టన్నుల జామాయిల్ కర్ర అవసరమవుతుందని ధరలు డిమాండ్ ఉంటే మార్కెట్ కు అనుగుణంగా కొనుగోలు చేస్తామని డిమాండ్ లేకున్నా టన్నుకు 3600 రూపాయలకు తక్కువ కాకుండా రైతులకు చెల్లించి కొనుగోలు చేస్తామని వివరించారు .ఈ కార్యక్రమంలో నెల్లూరు అపోలో హాస్పిటల్స్ వైద్యులు చుట్టుగుంట, పరిసర గ్రామాల రైతులు ప్రజలకు వైద్య పరీక్షల నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమంలో సెంచరీ కంపెనీ ప్రతినిధులు రమణ, విశ్వనాథరెడ్డి, కృష్ణ సందీప్, రమేష్ రెడ్డి, కృష్ణ, రైతు ప్రతినిధులు కంద్రా చినమాలకొండయ్య, కంద్రా మాల్యాద్రి, ఏ. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు శ్రీ గాయత్రి విద్యార్థి ఎంపిక



కందుకూరు, మేజరన్యూస్: అక్టోబర్ నెలలో కడపలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తన సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు శ్రీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థి నక్కల మురళీకృష్ణ అర్హత సాధించాడు. జనవరి 9 నుంచి 14వ తేది వరకు రాజస్థాన్ లో జరగనున్న జాతీయస్థాయి జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొననున్న మురళీకృష్ణ ను శ్రీ గాయత్రీ విద్యాసంస్థల అధినేత సిహెచ్ రామకృష్ణారావు అభినందించారు. శ్రీ గాయత్రీ డిగ్రీ కళాశాలలో క్రీడా ప్రాధాన్యత వల్లే ఈ విజయం సాధ్యమైందని నక్కల మురళీకృష్ణ తెలియజేశారు. మంగళవారం జరిగిన అభినందన సభలో శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి గీతా శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వి ఉషా చంద్రిక,జి1 క్యాంపస్ డీన్ వెంకటేశ్వర్లు ,జి2 క్యాంపస్ డీన్ ఎస్‌కె నాయబ్ రసూల్ అధ్యాపక మరియు అధ్యాపకతల సిబ్బంది పాల్గొని నక్కల మురళీకృష్ణను అభినందించారు.

## వైకాపా అద్దంకి నూతన ఇన్చార్జిని కలిసిన పలువురు నేతలు





అద్దంకి, మేజర్ న్యూస్ : అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన ఇంచార్జిగా పాణెం హనిమిరెడ్డి ని పార్టీ అధిష్టానం నియమించిన నేపథ్యంలో అద్దంకి కి చెందిన పలువురు నేతలు గుంటూరులోని ఆయన కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని రాజకీయ పరమైన అంశాలపై కొద్దిసేపు చర్చించారు. హనిమిరెడ్డి ని కలిసిన వారిలో సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్, జమ్మలమడక హనుమంతరావు, జాగర్లమూడి ఎలమందరావు, కుందుర్తి రాఘవరెడ్డి తో పాటు మరికొందరు నేతలు ఉన్నారు. కొందరు ఫోన్ ద్వారా శు భాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు, పుస్తకాలు అందజేత



అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో విప్పర్ల వారి పాలెం ప్రాథమిక పాఠశాలకు కుర్చీలు, వ్రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ పక్షాన నిర్వాహకులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సహకారంతో విప్పర్ల వారి పాలెం ప్రాథమిక పాఠశాలకు కుర్చీలు వ్రాత పుస్తకాలు పలకలు, టిఎల్ఎం మెటీరియల్ అందజేసి నట్లు రోటరీ అధ్యక్షులు మల్లాది శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనూరాధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి గంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి పుట్టంరాజు చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. విద్యాలయాలను దేవాలయాలుగా భావిస్తూ రోటరీ చేస్తున్న సేవలను కూడా ఈ సందర్భంగా అభినందించారు. చదువు ద్వారానే పేదరికం పోతుందని పిల్లలందరూ చక్కగా శ్రద్ధ పెట్టి చదువుకోవాలని రిటైర్డ్ ఆర్ జె డి డాక్టర్ యు దేవపాలన అన్నారు. అనంతరం దాత పుట్టం రాజు ను రోటరీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, నర్రా శ్రీలక్ష్మి, అన్నంగి సుబ్బారావు, జ్యోతి చంద్రమౌళి, చుండూరి మురళి సుధాకర్ రావు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూలు కులాల మెరుగైన జీవనోపాధికి పెద్దపీట

## - మంత్రి ఆదిమూలపు సురేష్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : షెడ్యూలు కులాల వారికి మెరుగైన జీవనోపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. భారీ సబ్సిడీతో సఫాయి కర్మచారీలకు మురుగు శుద్ధి వాహనములు సమకూర్చడమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రకాశం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఎనిమిది వాహనాలను మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిర ప్రాంగణంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాలలో సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయడానికి మూడు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది వాహనాలలో మార్కాపురానికి మూడు, చీమకుర్తి, కనిగిరి, గిద్దలూరు, దర్శి, ఒంగోలుకు ఒకటి చొప్పున కేటాయించారు. ఒక్కో వాహనం ఖరీదు రూ 31,67,326లు కాగా, ఇందులో రూ.15,06,380లను రాయితీగా ఇస్తున్నట్లు తెలిపారు. మరో రూ 16,60,946లను ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. రుణంగా మంజూరు చేశామన్నారు. ఒక్కో వాహనం ద్వారా ఐదుగురికి ఉపాధి కలుగుతుందని చెప్పారు. పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అదేవిధంగా ఈ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఈ వాహనాలను అందించడం ద్వారా యాంత్రీకరణపై కూడా దృష్టి పెట్టిందన్నారు. త్వరలోనే మరిన్ని వాహనాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట్ల రవిబాబు, జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, డి.ఆర్.డి.ఏ, మెప్మా పి.డి. రవికుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలినేని పుట్టినరోజు వేడుకలలో జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒంగోలులోని వి.ఐ.పి రోడ్‌లోని వారి స్వగృహంలో అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాదంపల్లిలో బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వాదంపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంచిపెట్టిన యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ నాయకులు ఈ క్రమంలో ఊర్లో



గ్రామస్తులందరూ డ్రైనేజీ సమస్య, రోడ్డు మీద నీళ్లు నిలిచి ఉండడం వల్ల దోమలు విపరీతంగా వస్తున్నాయన్నారు. అదేగాక సైడ్ కాలవలు కూడా లేవని గ్రామస్తులందరూ ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎరిక్షన్ బాబు వారితో ఇంకో మూడు మాసాలు ఆగండి వచ్చేది మన అందరి ప్రభుత్వం వస్తుంది అప్పుడు మీ కష్టాలన్నీ తొలగిపోతాయి అని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి

### - సుపరిపాలన అంటే ఏంటో చూపిస్తాం

### - 9వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీలో జనచైతన్య యాత్ర పర్యటన

### - కల్యాణ్ ముత్యాల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి, సుపరిపాలన అంటే ఏంటో చూపిస్తామని జిల్లా జనసేన కార్యదర్శి ముత్యాల కల్యాణ్ ప్రజలకు కోరారు. జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనల మేరకు స్థానిక నాయకులు నరసింహారావు, రాజేంద్ర,సిద్దవరపు రమేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 59వ రోజు ఒంగోలులోని 9వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు తో మాట్లాడుతూ కనీసం పెన్షనర్లకు కూడా సకాలంలో పెన్షన్లు అందించలేని ప్రభుత్వం ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం,రిటైర్డ్ అయ్యి పెన్షన్ల మీదే బతికే మాకు చాలా ఇబ్బందిగా తయారైయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు చెన్ను నరేష్, తాటిపత్రి జాన్, యాదల సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వెంకటరెడ్డిని పరామర్శించిన ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో ఇటీవల మిషన్‌లో ప్రమాదవశాస్తు చేయబడి దెబ్బతిన్న విషయం తెలుసుకొని



కనిగిరి టిడిపి ఇన్చార్జి ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం నాడు కేసరి వెంకటరెడ్డిని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్, మండల టిడిపి నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, బాలకోటయ్య హరికృష్ణ, సుబ్రహ్మణ్యం, కసులూరి మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌కి ఆహ్వానం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల సమైక్య సేవకుల నిర్వహణలో ఈనెల 13 బుధవారం సాయంత్రము 6 గంటలకు జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగనున్న గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కి దోర్నాల మండల, పరిసర గ్రామాలలో ఉన్న ప్రజలందరు పాల్గొనాలని పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సింగా రాజేష్ తెలియజేశారు. ఈ గ్రాండ్ క్రిస్మస్



సెలబ్రేషన్స్‌లో దైవ సందేశం అందించుటకు అంతర్జాతీయ ప్రసంగీకులు బ్రదర్ శామ్యూల్ కర్మోజీ మిరకిల్ సెంటర్ విశాఖపట్నం నుంచి విచ్చేయుచున్నారు. ముఖ్య అతిథులుగా ఆంధ్ర రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మండల నాయకులు పాల్గొనుచున్నారు. దోర్నాల మండలములోని ప్రజలందరు మరియు క్రైస్తవులు పాల్గొని దైవ దీవెనలను పొందగలరని హృదయపూర్వకమైన ఆహ్వానమును తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గంటా రమణారెడ్డి, దోర్నాల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డి.రసూల్, పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు యలకపాటి ఇశ్రాయేలు, యూనియన్ ప్రెసిడెంట్ సింగా రాజేష్, వైస్ ప్రెసిడెంట్ సింగా యేసుదానం, పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ బుట్టి దిలీప్ కుమార్ అడ్వయిజర్స్ చాట్ల గంగయ్య, మేడిపల్లి అశోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చాట్ల యిర్మియా, రికార్డు రైటర్ పూర్ణకంటి జేమ్స్, సింగా ఏసన్న, యలకపాటి ప్రేమన్న, జడ్డా నాగయ్య, యలకపాటి రాజు పాల్గొనడం జరిగింది.

## మోజస్ మృతి బాధాకరం

### - పూర్తిస్థాయి విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు

### - మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు మోజేష్ మృతి చెందటం బాధాకరమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్న మంత్రి సురేష్ సంఘటన జరిగిన రోజే పోలీస్ ఉన్నతాధి కారులతో మాట్లాడి దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన కోరారు. మోజస్‌కు మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకునే వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. ఇటు వంటి సంఘటనలో ఎవరు దోషులుగా తేలినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. వైద్యశాలలో ఉన్న మోజెష్ తల్లిదండ్రులతో మంత్రి ఫోన్లో మాట్లాడి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కోలుకుంటున్నాడని భావించిన మోజెస్ ఇంతలోనే మరణించాడు అన్న వార్త తెలుసుకున్న మంత్రి దిగ్భ్రాంతి చెంది మృతునికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.



## బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుంటక

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి జన్మదిన సందర్భంగా ఉజిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, వెలిగండ్ల ఎంపీపీ రమణ, మహాలక్ష్మి, తిరుపతిరెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.







# అట్టహాసంగా బాలినేని జన్మదిన వేడుకలు

## ఒంగోలు స్వగృహంలో కుటుంబ సభ్యులతో భారీ కేక్ కటింగ్

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆదిమూలపు, మాగుంట, శిద్ధా సుధీర్, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి 60వ జన్మదిన వేడుకలు ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. బాలినేని స్వగృహం వద్ద వేడుకలు అంబరాన్నంటాయి. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు మధ్య భారీ బర్తడే కేక్‌ను కట్ చేశారు. అనంతరం బాలినేని సతీమణి శచీదేవి, కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి దంపతులతో పాటు మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు శిద్ధా సుధీర్‌లు బాలినేనికి కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పార్టీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నేతలు బొకేలు అందజేసి బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలులో పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం గంటలకు 10:30నిలకు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతి రావు ఆధ్వర్యంలో వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయం నందు కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 11 గంటలకు విశ్వసేవిక వృధాశ్రమం నందు ఏపీసీపీడీసీల్ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి చేశారు. 11:15లకు మాతాశిశు వైద్యశాల నందు డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, ఫ్రూట్స్ బ్రెడ్ పంపిణి చేశారు. 11:30లకు ఒంగోలు నగర రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డెఫ్, డంబ్ స్కూల్ నందు కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 12 గంటలకు 44వ డివిజన్ కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాలరెడ్డి ఆధ్వర్యంలో మారుతీనగర్ 2వ లైన్‌లోని ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 12:30నిలకు ఘోష హాస్పిటల్ వద్ద గల బీసీ బాలికల హాస్టల్ నందు వైస్సార్సీపీ నాయకులు బత్తుల కాశయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అన్నదానం చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 'ఆడుదాం ఆంధ్రా'ను అట్టహాసంగా నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి శ్రీనివాసులు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ పోటీల నిర్వహణకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా'కు సంబంధించి జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలోని అన్ని క్రీడలకు సంబంధించి పురుషులు, మహిళా టీములను పూర్తి స్థాయిలో ఏర్పాటయ్యేలా చూడాలని ఎం.పి.డి.ఓ.లను ఆదేశించారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వమిత్వ సర్వేలో ఉన్న గ్రామాలను విస్తరణ అధికారులు ప్రతి రోజూ ఒక గ్రామాన్ని సందర్శించాలని ఆయన చెప్పారు. కచ్చితత్వంతో ఈ సర్వే జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్వమిత్వ సర్వే గురించి గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను ఇచ్చిన షెడ్యూలు ప్రకారం నిర్వహించాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామాలలో డ్రైనేజీ క్లీనింగ్, రోడ్ల వెంట చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. ఎస్.డబ్ల్యు.పి.సి. కేంద్రాల నిర్వహణ మెరుగుపడాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి ఎం.పి.డి.ఓ. లందరూ ఏరియా ఆఫీసర్స్ ఫీల్డ్ విజిట్ యాప్లో ఫొటోలను అప్లోడ్ చేయాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సంబంధి త శాఖలు సమన్వయం చేసుకుని నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, డి.పి.ఓ. నారాయణ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, హౌసింగ్ పి.డి. పేరయ్య, డ్వామా పి.డి. శీనా రెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, బి.సి. సంక్షేమ అధికారి అంజల, తదితర అధికారులు పాల్గొన్నారు.





మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎ మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు, తితిదే పాలక మండలి సభ్యులు శిద్ధా సుధీర్‌కుమార్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నష్టపోయిన అన్నదాతను ఆదుకోరా..

## రైతుల్లో మనోధైర్యం నింపలేకపోయిన ప్రభుత్వం

## తుపాను ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన టిడిపి నిజ నిర్ధారణ కమిటీ





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసనసభ నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాలలో దెబ్బతిన్న పంటలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నిజ నిర్ధారణ కమిటీ బృందం పరిశీలించింది. ఒంగోలు రూరల్ మండలంలోని బొద్దులూరివారిపాలెం గ్రామం, వలేటివారిపాలెం గ్రామాలలో దెబ్బతిన్న మిరప, శనగ, పొగాకు పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. సదరు గ్రామాలలో పంటలు దెబ్బతిన్న కారణంగా రైతులకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. పార్టీ నిజ నిర్ధారణ కమిటీ వారికి గ్రామాలలో పంటలు కోల్పోయిన రైతులు తెలిపారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి సమగ్ర నివేదికను తయారు చేయుటలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, కనీసం రైతులను ఇప్పటివరకు ప్రభుత్వ ప్రతినిధులు కలుసుకొని వారికి ధైర్యం చెప్పిన దాఖలాలు లేవని వాపోయారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కరువుతో అల్లాడిన ఈ ప్రాంతం మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అకాల వర్షాలకు మిరప, పొగాకు, పంటలు బాగా మిను దెబ్బతిన్నాయని, లక్షల్లో నష్టం వాటిల్లిందని కనీసం ఇప్పటివరకు ఈ ప్రభుత్వం పంట నష్టం గురించి అంచనాలు రూపొందించలేదని ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటించి అంచనాలు రూపొందించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ ప్రాంతంలో పొగాకు తోటలు తుఫాన్ వల్ల అకాల వర్షం దాటికి ఊరక ఎత్తయని తక్షణమే దెబ్బతిన్న పొగాకు పంటను అంచనా వేసి ప్రభుత్వం, పొగాకు బోర్డు సమన్వయంతో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిజ నిర్ధారణ కమిటీ నియోజవర్గ పరిశీలకులు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి సభ్యులు ఒంగోలు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర పార్టీ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి కామరాజు గడ్డ కుసుమ కుమారి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు వెంకట రామయ్య, ఒంగోలు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నలమోతు బాల గంగాధర్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు మక్కెన శ్రీనివాసరావు, నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, ఐ.టి.డి.పి ఆర్గనైజింగ్ కార్యదర్శి యామన బాలకృష్ణ, ఒంగోలు నగర కార్పొరేటర్ అంబూరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పవరపు శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ ప్రభాకర్, చప్పిడి శేషయ్య, వలేటి రాంబాబు, తదితరులు పంటలను పంటలను పరిశీలించారు.

# జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం: నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే అభ్యర్థులను మారుస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకటన ద్వారా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న వైసీపీ ప్రకటించిన 11 మంది ఇంచార్జుల్లో ఒక్కరూ కూడా గెలిచే పరిస్థితి లేదని, ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి నాయకులను మార్చినంత మాత్రాన జగన్ రెడ్డి తలరాత మారదు అని అన్నారు. వైఎస్సార్‌సీపీ 11 మంది ఇంచార్జుల్లో ముగ్గురు మంత్రులు ఉన్నారని, స్థానికంగా వారిపైన వ్యతిరేఖత, అవినీతి ఆరోపణలు, ప్రజలతో సత్ సంబంధాలు లేకపోవడమే ఇందుకు కారణమని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వైఎస్సార్‌సీపీ ఇంచార్జుల మార్పుల పేరుతో కొత్త నాటకం ఆడుతోందని తెలిపారు. జగన్ రెడ్డి ఇంచార్జులను మారుస్తున్నారు కానీ ఏపీ ప్రజలు ఏకంగా జగన్ రెడ్డినే మార్చేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఇప్పటి వరకు వైసీపీ నాయకులు చేసినదంతా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను దోచుకోవడం, వారిని భవిష్యత్తును అంధకారం లోకి నెట్టివేయడం జరిగిందని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నాటకాలు ఆడటం తప్పా ఈ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసినది ఏమిలేదని అంతా శూన్యమే అని అన్నారు. మంగళగిరిలో గెలుస్తారని తెలిసినప్పుడు సీటు రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి ఓడిపోతారు అని తెలిసినప్పుడు మాత్రం బీసీ సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీకి ఇచ్చారని, బీసీల మీద జగన్ రెడ్డికి ఉన్న కపట ప్రేమకు ఇదే నిదర్శనమని అన్నారు. తెలుగుదేశం పార్టీ కల్పిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీతో వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపడం కూడా గ్యారెంటీ అని తెలియజేశారు.



## మహిళల ఆత్మగౌరవానికి భంగం కలింగించడంలో ఏపీ నెంబర్ వన్

కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని టీడిపి మహిళా నేతలు విమర్శించారు. స్థానిక అమరావతి గ్రౌండ్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా ఏపీలో అక్కడి కంటే ఎక్కవగా ఈ నేరాలు చోటుచేసుకున్నాయన్నారు. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా.. వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని విమర్శించారు.జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉందన్నారు.అంతేకాదు వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో నిలవడం సిగ్గుచేటన్నారు.మహిళలపై నేరాలు రేటు జాతీయ స్థాయిలో 66.4 శాతం ఉండగా ఏపీలో మాత్రం 96.2 శాతం ఉందన్నారు.ఆర్థిక నేరాల రేటు జాతీయ స్థాయిలో 14 శాతం ఉండగా.. ఏపీలో 17.5 శాతం ఉందని తెలిపారు.ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ నమోదు చేసిన కేసుల సంఖ్య కూడా పెరిగిందని చెప్పారు.2021లో ఇలాంటివి 115 కేసులు పెట్టగా.. గతేడాది 134 కేసులు నమోదుచేశారు.మానవ అక్రమ రవాణా కేసుల్లో ఏపీ దేశంలో నాలుగో స్థానంలో ఉందంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏవిధంగా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలన్నారు.ఈ సమావేశంలో

కరణం అరుణ, వాజీదా బేగం, నామా పార్వతి, నారాయనమ్మ, కందుల నీరజ, కరాటపు స్వప్న, నల్లబోతుల దొరసాని, సూరపురాజు తులసి, ఫాతిమా, వెంకట లక్ష్మి, ధన, దుర్గ, లక్ష్మి, నాగేశ్వరి, అంజమ్మ, అమల తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల చిత్రహింసలతోనే మాదిగ యువకుడు మోజేష్ బలవన్మరణం: దళిత నేత నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో పోలీస్ చిత్రహింసలకు గురై పెట్రోల్ పోసుకొని బలవన్మరణం పొందిన నాగిపోగు మోజెస్ మరణానికి కారణమైన ఎర్రగొండపాలెం ఎస్సై రాజేష్, సిఐ మారుతి కృష్ణ లను ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఐపిసి 306 ప్రకారం అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్



చేశారు. మంగళవారం స్థానిక ఒంగోలులోని హెచ్‌సిఎం సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం మాట్లాడుతూ ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో మాదిగ యువకుడు మోజేష్ ను కౌన్సిలింగ్ పేరుతో పోలీస్ స్టేషన్కు పిలిచి చిత్రహింసలు పెట్టి కొడుకు కోసం వచ్చిన పాస్టర్ తండ్రి యోహాన్ను అవమానించి వేధించటంతో మోజెస్ ఈనెల 6వ తేదీన ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నడన్నారు. పోలీస్ అధికారులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మోజస్ను గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కొరకు చేర్పించారన్నారు. మోజెస్ కుటుంబాన్ని ప్రలోభపరిచి పోలీస్ అధికారులు తమకు అనుకూలంగా స్టేట్మెంట్ రాయించుకున్నట్లు తెలుస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మోజేష్ వద్ద మరణ వాంగ్మూలం అందుబాటులో ఉన్న మెజిస్ట్రేట్ను పిలిపించి చట్ట ప్రకారం తీసుకోవాల్సిందన్నారు. మోజెస్ మరణానికి కారకులైన ఎస్సై సీఐలను ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని నీలం నాగేంద్రం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు జగన్ పాలనలో దళితుల ప్రాణాలకు విలువ లేదంటూ నినాదాలు చేశారు. తదనంతరం ఒంగోలు క్యాంపు కార్యాలయంలో ఉన్న మంత్రి ఆదిమూలపు సురేష్‌ని కలిసి మోజెస్ పోలీస్ వేధింపుల వలన ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సిబి సిఐడి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే మోజెస్ కుటుంబానికి రూ 25 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కొమ్ము సృజన్ మాదిగ, చప్పిడి వెంగళరావు, దారా అంజయ్య, కాకుమాని రవి ,కలిసి డిమాండ్ చేశారు.

# వైసీపీ అరాచక పాలనలో అభివృద్ధి శూన్యం







**- అధికారంలోకి రాగానే గిద్దలూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తా**
**- మీకు సమస్య వస్తే మీ ముందుంటా.. ఎల్లవేళలా స్థానికంగా ఉంటా**
**- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగ లేదని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి జగన్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణం లోని 9వ వార్డు, 10వ వార్డులలో పర్యటించిన అశోక్ రెడ్డి వార్డుల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మొదటి రోజు నుండే దోపిడీ పాలన చేస్తున్నాడన్నారు.. నాడు తెలుగుదేశం హయాంలో ఎంతో అభివృద్ధి చేశానని, త్రాగునీటి సమస్యను పరిష్కరించానని, సిమెంట్ రోడ్లు, పెన్షన్లు, షాదీఖానా అభివృద్ధికి నిధులు మంజూరు చేశానని, తెలుగుదేశం అధికారంలోకి రాగానే గిద్దలూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, మీకు ఏ సమస్య వచ్చిన మీ ముందు ఉంటానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో స్థానికంగా ఉంటానని, రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో తెలుగుదేశం అభ్యర్థిగా గెలుపొంది మీ ఇంటి బిడ్డగా నియోజగవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మాజీ కౌన్సిలర్ సయ్యద్ రహమత్ బీ, ప్రధాన కార్యదర్శి పందీటి రజినిబాబు స్థానిక నాయకులు షేక్ ఖాదర్ వలి, షేక్ మహమ్మద్ రఫీ, లియాకత్ అలీ, సుండీ వెంకట రమణ, పగడాల రమణ, తోట కొండల్ రావు, మార్కెట్ బాషా, గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్, పాలుగుళ్ళ చిన్న శ్రీనివాస రెడ్డి, బూనబోయిన చంద్ర శేఖర్ యాదవ్ గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, గోపారపు గోపాల్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, గోపారపు గోపాల్ రెడ్డి, బోయిలపల్లి కిషోర్, సుండీ రమణ, కాపు నాయకులు దుత్తా బాలీశ్వ రయ్య, ఉలాపు బాలచెన్నయ్య, ఎలిశెట్టి వెంకటప్ప, మోడీగారి కృష్ణ, మైనార్టీ నాయకులు షేక్ అహ్మద్ బాషా, షేక్ మదార్ వలి, అనీఫ్, పఠాన్ షాజీద్, మహమ్మద్ జానీ, బీసీ నాయకులు కుసుమాల మహానంది యాదవ్, చెన్నబోయిన రామకృష్ణ యాదవ్, పాముల వెంకట రమణ, వి. ప్రసాద్, వేములపాటి చంటి, మండ్ల శ్రీనివాసులు, వేములపాటి చంటి, ప్రసాద్, సతీష్ వర్మ, పిడతల రవితేజ, గిద్దలూరు మధు, అశోక్ నాయక్, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముత్తుముల సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిక...

పట్టణంలో బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారి సమక్షంలో పట్టణానికి చెందిన పసుపులేటి నడిపి ఖాదర్ వలి, పసుపులేటి వలి, తోట మాలకొండయ్యలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఉన్నత ఆశయాల సాధన కోసం విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉన్నత ఆశయాల సాధన కోసం విద్యార్థులు ఎంతగానో క్రమ శిక్షణతో మెలగాలని, అదే సమయంలో వారి తల్లిదండ్రులకు, చదువులు నేర్పిన విశ్వ విద్యాలయానికి మంచి పేరు తేవాలని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఎం.అంజి రెడ్డి అన్నారు. మంగళవారం ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో జరిగిన విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి ఏకేయూ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి అధ్యక్షత వహించారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య ఎం.అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వర్చువల్ క్యాంపస్ గా ఏకేయు ను రూపొందించుకొని కొత్త కోర్సుల ద్వారా విద్యా దీవెన, వసతి దీవెన వంటి సౌకర్యాలను పొందాలన్నారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ద్వారా పలు రకాలైన కొత్త కోర్సులను ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకొని రావడం జరిగిందని ఆయన



పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన ఏకెయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తన ప్రసంగంలో వికసిత్ భారత్ ద్వారా విద్యార్థులు ఏయే అంశాలు తెలుసుకోవాలో సవివరంగా తెలియజేశారు. ఉమెన్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ భారతి దేవి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా కమ్యూనిటి లింకప్ చేయడం ద్వారా విద్యార్థుల సాంఘికాభివృద్ధి సంభందిత విషయాలలో విద్యార్థులు పాల్గొనడం జరగాలన్నారు. అంతేకాకుండా విజ్ఞానాభివృద్ధి, స్వయం కృతాభివృద్ధి తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. అభివృద్ధి అనేది బ్లాక్ బగ్స్ ద్వారా జరుగు తుందని భారతీ దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఓ.ఎ. డాక్టర్ సోమ శేఖర, ఏ.సి. ఈ. డాక్టర్ బి.పద్మజ, సహాయక ఆచార్యులు ఆర్. శ్రీనివాస రావు, డాక్టర్ డి.హాసన్, డాక్టర్ అమృతవల్లి, డాక్టర్ వెంకటరావు తదితరులతో బాటు అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ ఎం.ప్రసన్న కుమార్, ఎన్. ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ కనిగిరి పట్టణంలో మంగళవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు





కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు.మినీ అంగన్వాడి సెంటర్స్‌ని మెయిన్ సెంటర్స్‌గా అప్గ్రేడ్ చేయాలని, మినీ అంగన్వాడీ వర్కర్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్స్ ప్రమోషన్లలో నిబంధనలు పాటించాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, ప్రభుత్వమే కేంద్రాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలని, సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సీత, రజిని, మనోరంజిత, కొండమ్మ, లక్ష్మీరాజ్యం, రజియా, కుమారి, రామసుబ్బులు, సౌందర్య, దీపిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం అంగన్వాడీలు ఐసిడి ఎస్ టంగుటూరు ప్రాజెక్టు వద్ద సమ్మె నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాము, జిల్లా నాయకులు మోజెస్, పిడుగురాళ్ల క్రాంతి, బెల్లం శేషమ్మ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత పాదయాత్రలో తెలంగాణ కంటే వెయ్యి రూపాయల అదనంగా ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేదని తెలిపారు. 2017 నుండి12250 రూపాయల జీతాలు చెల్లిస్తున్నారని దానివలన మా యొక్క జీవితాలు పోషించుకోవడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.26 వేలు జీతాలు అంగన్వాడీలకి చెల్లించాలని ఎన్నో సంవత్సరా లుగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నప్పటికీ అంగన్వా డీల గోడును ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.సుభాషిణి, టి.విజయలక్ష్మి, పి సుశీల, పి.యశోద తదితర నాయకురాళ్లతో పాటు, టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి మండలా లకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మద్దిపాడులో....**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె మండల కేంద్రమైన మద్దిపాడులో మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మద్దిపాడు అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమం సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, కార్యదర్శులు పల్లాపల్లి ఆంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు నల్లమలకు జయప్రద, రజిని, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి, మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**సి.ఎస్.పురంలో...**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనీసం వేతనం పెంచాలని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సీఐటియు అనుబంధ అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ పిలుపుమేరకు మంగళవారం మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది వెలిగండ్ల శిశుసంక్షేమ అభివృద్ధి ప్రాజెక్టు కార్యాలయం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

**దర్శిలో...**

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్ వాడీ వర్కర్స్ సమస్యలను పరిష్కరిచకుండా గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని సి.ఐ.టి.యు నాయకులు సందు వెంకటేశ్వరరావు అన్నారు. దర్శి



సీడీపీఓ ఆఫీసు వద్ద అంగన్ వాడీ యూనియన్ నాయకులు రావెళ్ళ అజిత అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జగన్మోహనరెడ్డి ఎన్నికల ప్రచారంలో తెలంగాణా కంటే ఎక్కువ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు అమలు చేయలేదని, టిఎ, డిఎ బకాయిలు చెల్లించం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు 62 సంవత్సరాలకు రిటైర్ మెంట్ ప్రకటించి , అంగన్ వాడీలను మాత్రం 60 సంవత్సరాలకే రూపాయి ఇవ్వకుండా ఇంటికి పంపుతున్నారని , కనీసం 5 లక్షలు రిటైర్ మెంట్ బెనిఫిట్ ప్రకటించాలని, ఫించన్ సౌకర్యం ఇవ్వాలని, మినీ కేంద్రాలను మార్పు చేయాలని, రాజకీయ వేధింపులు అపాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్యాడూటీ ఇవ్వాలని మంగళవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నామని, పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న కార్యకర్తల డిమాండ్స్‌పై సిడిపిఓ భారతికి వినతిపత్రం అందచేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు తాండవ రంగారావు, బోడపాటి హనుమంత రావు, మంజుల వాణి, షేక్ ఫాతిమా, పార్వతి, విజయ వాణి, ప్రశాంతి, బాలమ్మ, విజయ లక్ష్మీ పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి దేవస్థానంలోపూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గ్రామ సమీపంలో శ్రీ కాలభైరవ సేవ స్థానం ఆలయంలో అర్చకులు గోడల శ్రీనివా సులు ఆధ్వర్యంలో పూజలు కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. అయితే అమావాస్య సందర్భంగా ఈ పూజా కార్యక్రమాలు చేపట్టి నట్టు నిర్వాహకులు గోడ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పూజల కొరకు గ్రామంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## మంత్రి నాగార్జునను వేరే ప్రాంతానికి మార్చటం బాధాకరం



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: గత కొన్నేళ్లుగా వేమూరు నియోజకవర్గ ప్రజలతో మమేకమై కలసి మెలసి ఉన్న డాక్టర్ నాగార్జునను వేమూరు నియోజకవర్గం నుంచి సంత నూతలపాడుకు మార్చటం నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని వైసీపీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు రాష్ట్ర మహిళా సెక్రెటరీ ఘాలి.అరవిందరాజా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో జన్మించి,ఈ ప్రాంతంలోనే విద్యాభ్యాసం పూర్తి చేసి గత 20 సంవత్సరాలుగా వైయస్ అభిమానిగా ఉంటు నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో ఒక అన్నగా ఉన్న డాక్టర్ నాగార్జున బంధం విడదీయరాని బంధమని ఆమె తెలిపారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పనిచేసి వైయస్సార్ అభిమాని చూరగొని,2009,2014 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమి పొందినప్పటికీ తిరిగి నియోజకవర్గ పరిధిలోని ప్రజల మన్ననలను పొంది 2019 లో శాసనసభ్యునిగా మెజార్టీతో ఎన్నికైన వ్యక్తి నాగార్జునని ఆమె కొనియాడారు.పార్టీ అధిష్టానం నాగార్జున గారి విషయంలో పునరా ఆలోచించి తిరిగి వేమూరు నియోజకవర్గానికి ఇన్చార్జిగా నాగార్జునను నియమించాలని ఆమె కోరారు.

## ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలంటూ మెడికల్ ఆఫీసర్ కు మంగళవారం వినతి పత్రంను అందచేశారు. పది లక్షలు ఇన్సూరెన్స్ చేయాలని, పని భారం తగ్గించాలి,ఆశ వర్కర్లపై వేధింపులు ఆపాలని, కనీస వేతనం అమలు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశలుగా మార్పు చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి వేతనంలో సగం పింఛన్గా ఇవ్వాలి.ఇంటి స్థలం ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని మారెళ్ళ ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్‌కి ఆశా వర్కర్స్ నాయకురాల్లో ఎస్ కే రాజ్యం, కే కౌసల్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శివెల్లంపల్లి ఆంజనేయులు అన్ని గ్రామాల ఆశా వర్కర్స్ అందచేశారు.

## ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పాస్టర్స్ ఇవాంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్(రి.307) ఆధ్వర్యంలో మంగళవారం రామన్నపేట పంచాయతీ పరిధిలోని పార్వతీ పురం మెస్సయ్య మెర్సీ మందిరం నందు ఐక్య క్రిస్మస్ వేడుకలు మద్దాల ఇజ్రాల్ సహకారంతో పాస్టర్ చార్లెస్ పిన్ని అధ్యక్షన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చార్లెస్ పిన్ని జరగబోవు క్రీస్తు జన్మదిన వేడుకలు అందరం ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అందరి కుటుంబాలు ఆనందంగా జీవించే విధంగా చూడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదుపరి దైవ సందేశం అందించి ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ జీ.బాబు, సెక్రటరీ పి. యెహోవా, జాయింట్ సెక్రటరీ ఏసయ్య, ట్రజరర్ జీ.ప్రసన్న, బాబు, ఎగ్జికుటివ్ బాడీ మెంబర్స్, అసోసియేషన్ సభ్యులు, దైవ సేవకులు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ బాల బాట కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ అసోసియేషన్ 2008లో ప్రారంభమై నేటివరకు నిర్విరామంగా కొనసాగుతుందని దైవ కృపతో ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా సంతోష శుభాకాంక్షలు అందరికి అందిస్తూ, ఈ యూనియన్ ఐక్యతతో మరింత అభివృద్ధి పొందాలని కోరుకుంటున్నానని అన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో విద్యార్థులకు ఆర్‌టిఐ యాక్ట్‌పై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: పౌరుని చేతిలో ఆర్టిఐ యాక్ట్ ఒక బ్రహ్మాస్త్రం అని, ఆర్టిఏ యాక్ట్‌ను సద్వినియోగపరు చుకుని, సమకాలీన సమస్యలను పరిగణనలోకి తీసుకుని, సామాజిక న్యాయం కల్పించవచ్చుని, ఏపీ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డాక్టర్ పి.శ్యామ్యూల్ జోనాధన్ అన్నారు. చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, జాతీయ సేవా విభాగం వారి ఆధ్వర్యంలో, కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు అధ్యక్షతన, ఆర్.టి.ఐ. చట్టంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్యామ్యూల్ జోనాధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమీ షనర్ పి.శ్యామ్యూల్ జోనాధన్, విద్యార్థులకు ఆర్.టి.ఎ యాక్ట్ - 2005పై అవగా హన కల్పించారు. సామాన్య ప్రజలకు ఆర్.టి.ఎ చట్టం - 2005 ద్వారా, సమకాలీన సమస్యల ను పరిగణన లోకి తీసుకొని, సామాజిక న్యాయం ఎలా కల్పించవచ్చునో, విద్యార్థులకు అవగాహన కల్పించారు. తొలుత కమిషనర్ జోనాధన్‌ను కళాశాల ప్రతినిధులు, మర్యాద పూర్వకంగా మెమొంటో ఇచ్చి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జాతీయ సేవా విభాగం ప్రోగ్రామ్ కన్వీనర్ డి.జ్యోతి స్వరూప్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐప్యాక్ సర్వేతో వైసీపీకి భారీ మూల్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: సర్వేలు ఎలా ఉన్నా నియోజకవర్గంలో వైసీపీకి సరైన నాయకుడు మోపిదేవి వెంకటరమణ రావు మాత్రమే అని పార్టీ శ్రేణులు స్పష్టం చేస్తున్నారు. ఐప్యాక్ సామాజిక సూత్రం నియోజకవర్గంలో ఏమాత్రం ఉపయోగప డదని రాజకీయ పరిశీలకులు గత ఎన్నికల ఫలితాలను అంచనా వేసి చెప్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికల తీరును పరిశీలిస్తే నియోజకవర్గ ప్రజలు నాయకత్వాలకే మద్దత్తు ఇచ్చారు కానీ సామాజికవర్గాలకు కాదు అనేది స్పష్టమవుతో ందన్నారు. అయితే ప్రస్తుతం నియోజకవర్గ సమన్వయకర్త గా ఎంపికైన డాక్టర్ ఈవూరి గణేష్ 2009 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసి ఓడిపోయారు.అప్పటి నుండి రాజకీయాలకు దూరంగా ఉం టూ వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. ఇతనిది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం అయిన నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలు అంతగా లేవనే చెప్పొచ్చు. తన సొంత సామాజికవర్గం లో కూడా ఆశించిన స్థాయిలో ఓట్లు సాధించటం అసాధ్యం అని నియోజకవర్గ ప్రజలు చర్చించు కుంటున్నారు. ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు కు, డాక్టర్ గణేష్ కు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందనేది వాస్తం. మోపిదేవి నాయకత్వానికే ప్రజల మద్దతు ఎన్నికల నిర్వహణలో మోపిదేవిని మించిన నాయకుడు ఏ సామాజికవర్గంలో లేరనేది వాస్తవం. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్త అభ్యర్థిని పోటీలో పెడితే వైసీపీ భారీ మూ ల్యం చెల్లించుకో వలసి వస్తుందని రాజకీయ మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నియో జకవర్గంలోని ప్రజలు మోపిదేవి నాయకత్వానికే మద్దత్తుగా ఉన్నారనేది వాస్తవం.

## సజ్జలకు పల్లవసేన సంక్షేమ సంఘం వినతి



రేపల్లె, మేజర్‌న్యూస్: మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావును రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జిగా ప్రకటించాలని కోరుతూ పల్లవసేన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పల్లవసేన సంక్షేమ సంఘం అధ్యక్షులు మోపిదేవి శివ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యా ప్తంగా మత్స్యకారుల సంక్షేమం ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చిన మోపిదేవికి రేపటి ఇంచార్జ్ పదవి ఇవ్వాలని కోరాము ని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షు లు కొల్లాటి బాబురావు ప్రధాన కార్యదర్శి విశ్వనాథపల్లి నాగ సుందర్ ప్రచార కార్యదర్శి కొక్కిలిగడ్డ నాగబాబు ఉపాధ్యక్షులు కన్నా వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

## ఈ.వి.యంలపై అవగాహన కల్పించిన ఈ.ఆర్.ఓ

దర్శి, మేజర్‌న్యూస్: ఈ.వి.యం, వివి పాట్‌లపై అధికారులకు, రాజకీయ పార్టీలకు ఈ.ఆర్.ఓ లోకేశ్వరరావు మంగళవారం అవగాహన కల్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్‌లో బి.ఎల్.ఎలను నియమిం చుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## 14న సర్వసభ్య సమావేశం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 14వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుం దని ఎంపీడీవో ఎస్.నరసింహులు పాత్రికేయులకు తెలిపారు.